నీ మొదటి విజయం తరువాత
అలక్ష్యం ప్రదర్శించవద్దు.
ఎందుకంటే నీ రెండవ
ప్రయత్నంలో కనుక నువ్వు
ఓడిపోతే,
నీ మొదటి గెలుపు అదృష్టం
కొద్దీ వచ్చింది
అని చెప్పడానికి చాలా మంది
ఎదురుచూస్తూ ఉంటారు.
- A.P.J. అబ్దుల్ కలాం



ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక
email : lakshyam2013@gmail.com
ఎడిటర్ ఇన్ చీఫ్ - మధుసూదనరావు చల్లా

మిత్రులందరికీ
శుభోదయం!!
లక్ష్యంపై ఉన్నంత శ్రద్ధాసక్తుల్ని,
లక్ష్య సాధనలో సైతం చూపించాలి,
విజయ రహస్యమంతా అదే.
-స్వామీ వివేకానందుడు



ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి : 12 సంచిక : 177 శనివారం 03-08-2025 పేజీలు : 8 వెల :3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily,
Should be filled in Guntur Courts Only

- అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల చేసిన సీఎం
- రైతుల ఖాతాలకు తొలి విడతగా రూ.7 వేల జమ
- 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి
- రైతును రాజు చేయాలన్నదే కూటమి లక్ష్యం
- టెక్నాలజీ ద్వారా పంటలపై సూచనలు వచ్చే సీజన్‌కు వెలుగొండ ఫేజ్ 1 పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు కృష్ణా నీళ్లు
- రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులతో జాగ్రత్తగా ఉండాలి
- ప్రకాశం జిల్లా దర్శిలో పచ్చని పొలాలు, రైతన్నల మధ్య అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు

# సూపర్ సిక్స్- సూపర్ సక్సెస్









**(దర్శి నుండి లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్ లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి... కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు.

2

## వేలాది మంది రైతులతో భారీ ట్రాక్టర్ ర్యాలీ

**- మంత్రి రామానాయుడు**

- ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ నడిపిన మంత్రి
- అన్నదాత సుఖీభవ పథకం అమలకు రైతుల్లో హర్షం



**పాలకొల్లు, ఆగస్టు 2 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం వేలాదిమంది రైతులతో కలిసి భారీ ట్రాక్టర్ల ర్యాలీ ను రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద 20వేలుకు పెంచి అమలు చేసినందుకు రైతులు హర్ష వ్యక్తం చేస్తూ ర్యాలీ జరిపి ధన్యవాదాలు వ్యక్తం చేశారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ నుంచి వ్యవసాయ మార్కెటింగ్ యార్డు వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవునా సాగిన ర్యాలీలో మంత్రి రామానాయుడు స్వయంగా ట్రాక్టర్ నడిపారు. ర్యాలీలో పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వేలాది మంది రైతులు ట్రాక్టర్ల పై తరలివచ్చారు. ట్రాక్టర్లను టిడిపి, జనసేన, బిజెపి జెండాలతో పాటు బెలూన్లతో ఆకర్షణీయంగా ముస్తాబించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా రైతాంగానికి పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6వేలు, రాష్ట్ర ప్రభుత్వం 14వేలు కలిపి మొత్తంగా 20వేలు సాయం మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. రైతాంగం తరపున మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అచ్చ్యయ్య నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్రంలో 46.85 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని గాలికి వదిలేయడంతో రైతులు కష్టాలు

మిగతా 2లో

- కోటాలో ఘనంగా ఆల్ ఇండియా రైల్వే పబ్లిక్ రిలేషన్స్ తొలి సెమినార్
- ముఖ్య అతిథిగా హాజరైన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.
- "రైల్వే పీఆర్ కాడర్ సమస్యలను రైల్వే మంత్రితో చర్చిస్తా - ఓం బిర్లా

## భారతీయ రైల్వే పీఆర్ చరిత్రలో... ఓ కొత్త అధ్యాయం



2

## ఈనెల 13న మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మలు దగ్ధం

2



రైతు సంఘం నేత వడ్డే శోభనాద్రీశ్వర రావు పిలుపు

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 03 ఆగష్టు 2025

# సూపర్ సిక్స్- సూపర్ సక్సెస్





ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

### రైతుల కళ్లలో ఆనందం చూశా

అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం-రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోంది." అని సీఎం తెలిపారు.

### సందేహాల నివృత్తికి పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్

పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చుని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. "అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

### సూపర్ సిక్స్ అమలు సంతోషాన్నిస్తోంది

రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్దిదారులు రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

### 15వ తేదీ నుంచి ఉచిత బస్సు

తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు.

### డ్రిప్ ఇరిగేషన్‌లో దేశంలో ఏపీ టాప్

వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోంది. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు.

డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటుంబాలు రూ.259 కోట్లు అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### కూటమిది రైతు ప్రభుత్వం

పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం.రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం.

### పంటలకు గిట్టుబాటు ధర కల్పించాం

సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచి తంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంట లు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు.

### రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి

ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం.

భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు.

కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో జాగ్రత్త

రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటున్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు ఫేక్ వీడియో ప్రదర్శించాడు.

### జగన్‌ను చూసి బూతులు నేర్చుకోవాలా

రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్దతులు, నిబంధనలు, కట్టుబాట్లు తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు.

# వేలాది మంది రైతులతో భారీ ట్రాక్టర్ ర్యాలీ





అనుభవించారన్నారు. నాడు వ్యవసాయ శాఖను మూత వేసి నేడు రైతులపై జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం లో రైతులకు ఆక్సిజన్ లాంటి ఇన్సూరెన్స్ ను మర్చిపోయి చెల్లించలేదన్నారు. రైతులను మర్చిపోయిన జగన్కు పాలించే హక్కు లేదనే గత ఎన్నికల్లో రైతులు బుద్ధి చెప్పారన్నారు. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను 1654 కోట్లను కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. నాడు రైతులు పండిన ధాన్యమును అమ్ముకోవాలంటే రైస్ మిల్లుల వద్ద వారం రోజులు పడుగాపులు పడాల్సి వచ్చేదని, రైతుల ఇబ్బంది పడ్డారన్నారు.నేడు కూటమి ప్రభుత్వంలో రైతులు ధాన్యమును నచ్చిన మిల్లుకు అమ్ముకోవడంతో పాటు 48 గంటల్లో బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులకు మేలు చేసే ఇన్పుట్ సబ్సిడీ, సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు వంటివి ఎన్నో ఎగ్గొట్టి వ్యవసాయ శాఖను మూత వేసి రైతులను గాలికి వదిలేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతు క్షేమం, సంక్షేమమే ధ్యేయంగా రైతు పక్షపాతిగా పనిచేస్తుందని అటువంటి మంచి ప్రభుత్వానికి రైతాంగం అంతా ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ రైల్వే పీఆర్ చరిత్రలో...

# ఓ కొత్త అధ్యాయం



**కోటా, ఆగస్టు 2 (లక్ష్యం ప్రతినిధి) :** భారతీయ రైల్వే చరిత్రలో తొలిసారిగా, రైల్వే పబ్లిక్ రిలేషన్స్ విభాగాధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆల్ ఇండియా రైల్వే పబ్లిక్ రిలేషన్స్ సెమినార్ శనివారం కోటాలోని మేనాల్ రైల్వే ఆఫీసర్స్ క్లబ్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ముఖ్య అతిథిగా హాజరై, రైల్వే పీఆర్ కాడర్ పోషిస్తున్న కీలక పాత్రను అభినందించారు.

### సాంప్రదాయ స్వాగతం – దీపప్రజ్వలన

కార్యక్రమానికి విచ్చేసిన ఓం బిర్లాను పుష్పగుచ్ఛంతో ఆహ్వానించిన అనంతరం, డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎమ్) అనిల్ కాల్రా, ఇతర ముఖ్య అతిథుల సమక్షంలో దీపప్రజ్వలన చేశారు. స్వాగత ప్రసంగంలో డీఆర్ఎమ్ కాల్రా, రైల్వే పీఆర్ విభాగం అందిస్తున్న విలువైన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా పీఆర్ సిబ్బంది బహుముఖ పాత్ర, విభాగం బాధ్యతలను ప్రతిబింబించే ప్రత్యేక డాక్యుమెంటరీను ప్రదర్శించారు.

### కాడర్ బలమే రైల్వే ప్రతిష్ఠకు పునాది

సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కమల్ జోషి, పీఆర్ కాడర్ పనితీరు, నిర్మాణం, సవాళ్లపై సవివరంగా ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ %-% "రైల్వే పీఆర్ విభాగం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య నమ్మకానికి వారధి. ఈ కాడర్ బలపడితే రైల్వే ప్రతిష్ఠ, పారదర్శకత మరింత పెరుగుతాయి" అని పేర్కొన్నారు. పీఆర్ సిబ్బంది సమస్యలను తగిన స్థాయిలో ప్రస్తావించి, పరిష్కారం కోసం రైల్వే మంత్రితో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

### సమస్యల పరిష్కార దిశగా చర్చలు

ఈ సందర్భంగా ముఖ్య అతిథికి జ్ఞాపికను అందజేసి, కృతజ్ఞతా సభ నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సులో దేశం నలుమూలల నుండి వచ్చిన సీనియర్ పీఆర్ అధికారులు, పబ్లిసిటీ ఇన్స్పెక్టర్లు తమ అనుభవాలు, ఆచరణాత్మక సూచనలు పంచుకున్నారు. ఈ చర్చలు విభాగ భవిష్యత్ దిశానిర్దేశానికి, పనితీరులో నాణ్యత పెంపుకు, కాడర్ పునర్వ్యవస్థీకరణకు పునాది వేశాయి. ఈ మహాసభ పీఆర్ కాడర్ ఐక్యతను, సామూహిక స్ఫూర్తిని ప్రతిబింబించడమే కాకుండా, విధాన నిర్ణేతల దృష్టికి విభాగ సమస్యలను తీసుకువెళ్లే శక్తివంతమైన వేదికగా నిలిచింది.

### భారతీయ రైల్వే జనసంపర్క కర్మి కల్యాణ్ సమితి

ఈ కార్యక్రమానికి డీఆర్ఎమ్ కోటా అనిల్ కాల్రా, అదనపు డీఆర్ఎమ్ లలిత్ కుమార్ ధురంధర్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సౌరభ్ జైన్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కిషోర్ పటేల్, ప్రతిపక్ష నేత లవ్ శర్మతో పాటు రైల్వే వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రముఖులు పాల్గొన్నారు.

# ఈనెల 13న మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మలు దగ్ధం

**విజయవాడ, ఆగస్టు 2 లక్ష్యం (ప్రతినిధి) :** ట్రంప్, మోడీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకిస్తూ రైతాంగం పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాలని ఏపీ రైతు సంఘాల సమావేశం పిలుపునిచ్చింది. ఈ మేరకు గాంధీనగర్ ప్రెస్క్లబ్ లో శనివారం రాష్ట్ర రైతు సంఘాల నాయకుల సమావేశం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ట్రంప్, మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని మాజీ మంత్రి, రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాధీశ్వర రావు పిలుపునిచ్చారు. స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల వలన భారత వ్యవసాయ రంగాన్నికి తీవ్ర ప్రమాదం ఏర్పడిందన్నారు. గతంలో గాట్, డంకెల్, ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాలు వలె ఈ ఒప్పందాలు జరుగుతున్నాయన్నారు. ఈ ఒప్పందాల వల్ల కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూరతాయన్నారు. యంత్రాలు అమ్ముకోవటానికి స్వేచ్ఛ వాణిజ్య ఉపయోగపడుతుందన్నారు. 10 సంవత్సరాల నాటి ట్రాక్టర్ లను రద్దు చేయాలని, వాటి స్థానంలో కొత్త ట్రాక్టర్ లు కొనుగోలు చేయాలని రైతులను ఆదేశించే విధానాలు దుర్మార్గమైనటువంటి విధానాలన్నారు.

వాణిజ్య ఒప్పందాలు వ్యవసాయంకు, రైతులకు వినాశకరంగా ఉండకూడదని హితవు పలికారు. వ్యవసాయని నాశనం చేసి భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే విధానం మని విమర్శించారు. రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలన్నారు. రైతులు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్ మాట్లాడుతూ అటవీ జంతువు నుండి పంటలకు రైతులకు రక్షణ కల్పించాలని కోరారు.

కార్పొరేట్ కంపెనీలకు భూపందేరం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ని రద్దు చేయాలని ఈనెల 13న దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలను బహిష్కరించాలని బైక్, ట్రాక్టర్ లతో ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు జరపాలని కోరారు. జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 15 నుంచి జనవరి 26 వరకు ఈ విధానాల వ్యతిరేకిస్తూ జిల్లా, రాష్ట్ర కేంద్రాల్లో పెద్ద ఎత్తున ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, కాంగ్రెస్ కిసాన్ సెల్ చైర్మన్ కామన ప్రభాకర్ రావు, రైతు కూలీ సంఘం యు.వీరబాబు, కిసాన్ సంఘటన్ మరీదు ప్రసాద్ బాబు, కిసాన సభ తోట ఆంజనేయులు, ప్రగతిశీల రైతు సంఘం ఎస్కే గౌస్ తదితరులు పాల్గొన్నారు.







మంగళగిరి సికే కన్వెన్షన్‌లో రాష్ట్రంలోని జాతీయ రహదారులపై సమీక్ష. సమీక్షలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. అనంతరం పలు రహదారుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన సీఎం చంద్రబాబు, నితిన్ గడ్కరీ, పవన్ కళ్యాణ్




# వేపకంపల్లి టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా బోల్నెడి. కనకదుర్గ శ్రీనివాసరావు

### కనకదుర్గకు పార్టీ బిఫారమ్ అందజేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి



(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి ఉపఎన్నికలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. ఈ నేపథ్యంలో వేపకంపల్లి ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థిగా బోల్నెడి. కనకదుర్గ శ్రీనివాసరావు ను ఖరారు చేస్తూ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి. బ్రహ్మానందరెడ్డి శనివారం కనకదుర్గ శ్రీనివాసరావు లకు పార్టీ తరపున బిఫారమ్ అందజేశారు. అనంతరం కనకదుర్గ శ్రీనివాసలతో కలిసి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఎన్నికల అధికారికి బిఫారమ్ ను అందజేశారు. గతంలో ఎంపీటీసీ, వైస్ ఎంపీపి గా పనిచేసిన కోకా. అక్కమ్మ అనారోగ్య కారణంతో మృతి చెందటంతో ఇక్కడ ఎన్నిక అనివార్యం అయింది.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కారంపూడి పట్టణ అధ్యక్షునిగా బొమ్మిన. అల్లయ్య నియామకం



(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కారంపూడి పట్టణ అధ్యక్షునిగా బొమ్మిన. అల్లయ్య ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. బొమ్మిన. అల్లయ్య మొదటి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియశీలక సభ్యునిగా పనిచేస్తూ కారంపూడి మండలంలో పార్టీలో మంచి నాయకునిగా ఎదిగారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణారెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు పొందారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా అయన సేవలను గుర్తించి గతంలో సొసైటీ చైర్మన్ గా తర్వాత ఎంపీటీసీగా గత స్థానిక సంస్థల ఎన్నికలలో అల్లయ్య సతీమణికి ఎంపీటీసీ పదవి మండల పరిషత్ వైస్ ఎంపీపిగా అనేక పదవులు కట్టబెట్టి పార్టీ మంచి గుర్తింపు ఇచ్చింది. పట్టణ అధ్యక్ష పదవి 2009 నుండి వరుసగా ఆయనకే ఇస్తూ పార్టీ కూడా ఆయనకు సముచిత స్థానం కల్పించింది. కాపు సామజికవర్గానికి చెందిన బొమ్మిన. అల్లయ్య పార్టీలో సామాన్య కార్యకర్త నుండి కారంపూడి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్య నాయకుని స్థాయికి ఏదిగారని చెప్పవచ్చు. తన నియామకానికి సహకరించిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి కి అయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అల్లయ్య నియామకం పట్ల వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్ తదితర మండల వైసీపీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నదానం



తెనాలి ఆగస్టు02(లక్ష్యం న్యూస్) శ్రీ వెంకటేశ్వర యోగ సేవ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం యోగ సభ్యులు గుర్రం సూర్యప్రకాశరావు అమ్మ గారైన గుర్రం సరస్వతి వర్ధంతి సందర్భంగా గాంధీ నగర్ లోని షిరిడీ సాయి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమము ఎస్ వి యోగా కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య పర్యవేక్షణలో జరుగింది.

# తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివి సిడిపిఓ,పూడివిజయగౌరీ




తెనాలి ఆగస్టు 02(లక్ష్యం న్యూస్) తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివి అని స్త్రీ శిశు సంక్షేమశాఖప్రాజెక్ట్ అధికారిణి పూడి విజయగౌరి తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్ టి.సౌభాగ్య వాణి తదితరులతో కలిసి వైద్యశాలలోని గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యతను వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పూడి విజయగౌరీ మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యతను తెలియజేసేందుకు ఈనెల ఒకటవ తేదీ నుంచి ఏడవతేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిపాలవల్ల బిడ్డకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని, తల్లిపాలు బిడ్డకు సహజసిద్ధమైన మొట్టమొదటి వ్యాధినిరోధక టీకాగా కూడ పనిచేస్తుందనిఅన్నారు. బిడ్డకుపాలుఇవ్వడం వలన తల్లికి బిడ్డకు మధ్య అనుబంధం పెరుగుతుందని దానితోపాటు రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులు నివారించవచ్చని తెలిపారు. స్త్రీ ,శిశు సంక్షేమశాఖ అంగన్వాడికేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిపాల విశిష్టతపై అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ టి.సౌభాగ్యవాణి, స్టాఫ్ నర్స్ యార్లగడ్డ శివకుమారి, అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో ఘనంగాజరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమం

క్రోసూరు ఆగష్టు 1(లక్ష్యం న్యూస్)::కోసూరు మార్కెట్ యార్డులో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 5000 రూపాయలు,కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 2000 రూపాయలను మొత్తం 7000 రూపాయలను లబ్ధిదారులైన రైతులకు అందజేసిన ఎమ్మెల్యే.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ 6 పథకాల్లో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్న ఎమ్మెల్యేమూడు దఫాలుగా ఏడాదికి 20,000 రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్న ఎమ్మెల్యేరైతన్నల ధీమాకు చంద్రన్న పాలనలో పునాదులు పడుతున్నాయన్న ఎమ్మెల్యే.జగన్ పాలనలో నిర్లక్ష్యం




చవిచూసిన రైతుకు ఇప్పుడు చంద్రన్న పాలనలో భరోసా లభిస్తోందన్న ఎమ్మెల్యే.
రైతులకు అందిస్తున్న సహాయం రైతుకు ఇచ్చే గౌరవంగా కూటమి ప్రభుత్వం భావిస్తుందన్న ఎమ్మెల్యే.రైతన్న ఖాతాలోకి నేరుగా నిధులు జమ చేయడం కూటమి ప్రభుత్వ అవినీతి రహిత పాలనకు నిదర్శనమన్న ఎమ్మెల్యేకూటమి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి కష్టం లేకుండా ప్రతి విషయం పై ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ప్రత్యేక దృష్టి పెట్టారన్న ఎమ్మెల్యేరైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్న ఎమ్మెల్యేరైతుల నుంచి వచ్చిన ప్రతీ సమస్యపై తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేసి వారికి అండగా నిలుస్తామన్న ఎమ్మెల్యే.

# పింగళి 150వ జయంతి ఉత్సవాలు

బాపట్ల ఆగస్ట్ 2 ( లక్ష్యం న్యూస్)జాతీయ జెండాకు రూపకల్పన చేసి,తెలుగు వారి కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేశారు పింగళి వెంకయ్య. దేశ విదేశాల్లో రెపరెపలాడే మువ్వన్నెల జెండా తెలుగువారి ఘనతను చాటు తున్నది. తెలుగు వారికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవ, ప్రతిష్టలను తీసుకువచ్చిన పింగళి చిరస్మరణీయులు. తెలుగువారికి తరతరాలకు తరగని పేరు, ప్రఖ్యాతు లను ఆర్జించి పెట్టిన పింగళి రుణం మనం తీర్చుకోలేనిది. జాతి అస్తిత్వానికి, మనుగడకు మూలమైన త్రివర్ణ పతాకాన్ని ఆయన మనకు అందించారు. ఎన్నో ఏళ్లు శ్రమించి, అనేక దేశాల జెండాలు పరిశీలించి మన దేశ జాతీయ పతాకాన్ని ఆయన రూపొందించారు. స్వాతంత్ర సమరంలో పోరాటానికి ఆ



ఆయుధాన్ని మనకు అందించారు. పింగళి 150వ జయంతి ఉత్సవాలు ఈ ఏడాదంతా ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. 1913లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభలో ఆయన పాల్గొనడం విశేషం.
పింగళి వెంకయ్య 149వ జయంతి సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయి బాబు, ఏవివి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉమా మహేశ్వర రావు, శ్రీనివాసరావు, మహాలక్ష్మి మరియు మాజీ కౌన్సిలర్ శివ నాగేశ్వరరావు యశ్వంత్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభతో ఆటలాడుతున్న మోదీ సర్కారు: దిలీప్

పొన్నూరు ఆగస్టు 2 (లక్ష్యం న్యూస్)గడచిన పదకుండేళ్ళ మోదీ పాలనలో దేశవ్యాప్తంగా జరిగిన ప్రతి జాతీయస్థాయి పోటీపరీక్షా దేశంలోని ఉత్తమ ప్రతిభగల విద్యార్థుల పాలిట శాపంలా మారిందని, మోదీ ప్రభుత్వం విద్యార్థుల ప్రతిభతో ఆటలాడుకుంటుందని పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే దిలీప్ అన్నారు. ప్రతిష్టాత్మక షార్ట్ సర్వీస్ కమిషన్ పరీక్షా చుట్టూ నెలకొన్న వివాదం పై దిలీప్ మాట్లాడుతూ బిజెపి పాలనలో జాతీయ స్థాయి పోటీపరీక్షలలో జరుగుతున్న పరిణామాలను దుయ్యబట్టారు. ఒకటా రెండా గడచిన పదకుండేళ్ళుగా దేశవ్యాప్తంగా అన్ని జాతీయ పరీక్షలలో అక్రమాలు జరిగాయని, ఉత్తరభారతీయ అధికారుల కనుసన్నల్లో జరిగిన ప్రతి పోటీ పరీక్షా దేశంలోని ప్రతిభావంతుల పాలిట శాపమయ్యిందని, నీట్, యూపిఎస్సీ, యూజీసీ ఇలా బోర్డు ఏదైనా జరిగిన ప్రతి జాతీయస్థాయి పరీక్షా అవినీతి, ఆశ్రితపక్షపాతం దిశగా సాగాయని దిలీప్ తెలిపారు. కాగా నేడు ఎస్.ఎస్.సి పరీక్షలో జరుగుతున్న



గందరగోళం అంతాఇంతా కాదని, పరీక్షల నిర్వహణ ఆసాంతం అనేక అక్రమాలు జరిగాయని, మధ్యప్రదేశ్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలలో అక్రమాలకు పాల్పడిన వ్యాపం కుంభకోణం చేసిన సంస్థకే ఈ సంవత్సరం షార్ట్ సర్వీస్ కమిషన్ పరీక్షల కాంట్రాక్టు ఇవ్వటం అనేక అనుమానాలకు తావివ్వగా నేడు పరీక్షా నిర్వహణలో ప్రతిదశలో విద్యార్థులు అన్యాయానికి గురయ్యారని అన్నారు. అనేక అక్రమాలకు గురైనందున ఈ పరీక్షను రద్దు చేసి, తిరిగి మరలా పరీక్షను నిర్వహించాలని, తక్షణం పరీక్షా నిర్వహణ సంస్థను తప్పించి, అక్రమార్కులు ఎంతటివారైనా శిక్షించాలని దిలీప్ కోరారు. కాగా, ఈ పరీక్షా పై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ యువజన విభాగం చేస్తున్న నిరసనలపై పోలీస్ జులుం ప్రదర్శించటాన్ని దుయ్యబట్టిన దిలీప్, దేశంలో ప్రతిభపై మతోన్మాదం పెత్తనం చేస్తుందని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ ఫలాలకు అడుగడుగునా తూట్లు పొడుస్తున్న ఈ మతోన్మాద ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, రాహుల్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా ఈ చీకటి రోజులకు త్వరలో విముక్తి కలుగుతుందని, తిరిగి ఈదేశంలో ప్రజాస్వామ్య సంస్థలు పునరుజ్జీవం చెందుతాయని దిలీప్ ఆశాభావం వ్యక్తం చేసారు.

# సమాజానికి ఉపయోగపడే విధంగా జర్నలిస్టులు తమ బాధ్యతను నిర్వర్తించాలి ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలి ఆగస్టు(లక్ష్యం న్యూస్)ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా ఉన్న లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడిషియరీ, ప్రెస్,ఈ నాలుగు మూల స్తంభాలు ఒకదానికొకటి రక్షించకకోకపోతే సమర్థించుకోకపోతే మిగతా వాటికి నష్టం జరుగుతుందన్న భావం స్ఫురించకుండా సమాజం ముందుకు వెళుతుందన్న భావన నేటి సమాజంలో కనిపిస్తోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభిప్రాయపడ్డారు. సీ.ఆర్ మీడియా అకాడమీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా విలేకరులకు నిర్వహించిన పునఃశ్చరణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక కొత్తపేటలోని శ్రీ రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా విలేకరులకు సి.ఆర్ మీడియా అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో పునఃశ్చరణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు తెనాలి ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు చందు సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఏదైతే తమ భావాన్ని భాషలోకి మారుస్తున్నారో దాని ప్రభావం ఏ రకంగా సమాజంలో పడుతుందన్నది గమనంలోకి తీసుకోవాలని సూచించారు.తన నలభై ఏళ్ల రాజకీయంలో తను చూసింది ఎక్కువగా ఎవరు అధికారంలో ఉంటే దానికి అనుకూలంగా జర్నలిజం నడుస్తుందన్నట్టుగా కనిపిస్తోందని ఆయన అన్నారు. అలా కాకుండా నిష్పక్షపాతంగా జర్నలిజం నడవాలని, సమాజానికి ఉపయోగపడే విధంగా జర్నలిస్టులు తమ బాధ్యతను నిర్వర్తించాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.సి ఆర్ మీడియా అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ సిఆర్ మీడియా అకాడమీ తొలిసారిగా తెనాలిలోని విలేకరులకు శిక్షణ తరగతులు నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు. ఏడు అంశాలపై శిక్షణ తరగతులు విలేకరులకి అందిస్తున్నామని ఆయన తెలియజేశారు. వృత్తి నైపుణ్యాన్ని పెంచటంతో పాటు తెలుగు జర్నలిజం నాణ్యతను పెంచే విధంగా తాము ఈ శిక్షణ తరగతులను




అందిస్తున్నామని ఆలపాటి సురేష్ కుమార్ తెలియజేశారు. ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు వై.వి సుబ్బారావు మాట్లాడుతూ తెనాలితో ప్రారంభమైన విలేకరుల పునఃశ్చరణ శిక్షణ తరగతులు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే గిరిజన ప్రాంతాల్లోనూ, ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ముందుకు వెళుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. డబుల్ హార్స్ మినప గుళ్ళు అధినేత మునగాల మోహన్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా జర్నలిజం ఇంకా బాగా పనిచేయాలని అన్నారు.వి జి కె అండ్ వి వి ఎల్ ఫౌండేషన్ అధ్యక్షులు బాబు ఆర్ వడ్లమూడి మాట్లాడుతూ జర్నలిజం అనేది నిత్యం నేర్చుకునే సబ్జెక్ట్ అని అన్నారు. జర్నలిస్టు తన లక్ష్యం ఏమిటి ఆ లక్ష్యాన్ని ఎంతవరకు సాధించేమన్నది మననం చేసుకోవాలని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో అకాడమీ కార్యదర్శి మణిరామ్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ,ఈ ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎస్.ఎస్ మీరా, ఏపీడబ్ల్యూజే జిల్లా మాజీ అధ్యక్షులు భక్తవత్సలం కార్యదర్శి ఎం గోపీచంద్ పాల్గొన్నారు. అనంతరం సోషల్ మీడియా యుగంలో మీడియా పాత్ర అనే దానిపై సీనియర్ జర్నలిస్టు ఎస్ గురునాథ్ విలేకరులకి తెలియజేశారు. తదనంతరం జర్నలిజం లో నైతిక నిష్ట అనే దానిపై డాక్టర్ జి అనిత.. మీడియాలో నూతన ధోరణులు అని దానిపై తులసీదాస్ విలేకరులకి శిక్షణ తరగతులలో తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని చొప్పర సుధాకర్, ఓతుకోలు మార్కండేయులు. బొల్లి ముంత కృష్ణ మాస్టర్, జి మురళి, దీపాల తారక్ సాయినాథ్, డి శరత్ బాబు,ఆర్ వి కిరణ్ కుమార్ ,తన్నీరు కళ్యాణ్ కుమార్ తదితరులు పర్యవేక్షించారు..

# రైతును రారాజుగా చేయడమే లక్ష్యం

### శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య

చీరాల ఆగస్టు 2 ( లక్ష్యం న్యూస్) రాష్ట్రంలో ప్రతి రైతును రారాజుగా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శనివారం స్థానిక పాపాయిపాలెం గ్రామం నందు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంభించిన సందర్భంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయరంగ చరిత్రలో సరికొత్త సువర్ణాధ్యాయానికి నాంది పలికిందని అన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పంట పెట్టుబడి సాయంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని పీఎం కిసాన్ పథకం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి ఏటా 20 వేలు ఆర్థిక సాయం అందజేయనున్నట్లు చెప్పారు. మొదటి విడతగా పీఎం కిసాన్ కింద రూ. 2 వేలు, అన్నదాత కింద రూ.5,000/- రూ. మొత్తంగా 7,000/- చొప్పున నియోజకవర్గంలోని 7368 మంది రైతులకు 4.59 కోట్లు బ్యాంకులో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174.43




కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండగ చేసి, ప్రతి రైతన్నను రారాజుగా చేయడమే లక్ష్యంగా రైతు బాంధవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 03 ఆగస్టు 2025

# బృందావనాన్ని తలపిస్తున్న పెనుమాక హిందూ స్మశానవాటిక

**-దాతల సహకారంతో స్మశాన వాటికలో సకల సదుపాయాలు**

**-ఆఖరి మజిలీల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ**




మంగళగిరి ఆగస్టు 02(లక్ష్యం న్యూస్)పెనుమాక:ఎటువైపు చూసినా అందమైన పూల చెట్లు... కాళ్లకు మట్టి అంటకుండా తివాచీ పరిచినట్లు సిమెంటు రోడ్లు... అక్కడక్కడ విగ్రహాలు... సుమారు ఎకరం విస్తీర్ణంలో పరుచుకున్న పచ్చదనం. ఆ ప్రదేశాన్ని దూరంగా ఉండి చూస్తే ఇదేదో ఉద్యానవనం అనుకుంటారు. కానీ అది స్మశాన వాటిక. బృందావనాన్ని తలపిస్తున్న ఈ స్మశాన వాటిక మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెనుమాక లో ఉంది. గత కొన్నేళ్ల క్రితం ఎటువంటి కనీస సౌకర్యాలు లేక లోప భూయిష్టమైన ఈ స్మశాన వాటిక నేడు ఉద్యానవనంగా మారింది. ఈ స్మశాన వాటికకు వెళ్లాలంటే ఇంతకు ముందు ముక్కు మూసుకుని వెళ్లాల్సి వచ్చేది. దుర్గంధ భరితమైన వాతావరణాన్ని తలపింపజేసే ఒకనాటి పెనుమాక హిందూ స్మశాన వాటిక దాతల సహకారంతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంది. సుమారు రూ. 50 లక్షల వ్యయంతో స్మశాన వాటికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జోరున వర్షం కురిసినా దహన సంస్కారాలు చేసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. అంత్యక్రియల్లో భాగంగా మృతుల బంధువులు గుండ్లు, గడ్డాలు తీసే గది, అస్థికలు భద్రపరుచుకునే గది, సామాన్లు గది, స్త్రీలు గాజులు, చాటలు పంచుకునే గదితో పాటు ప్రత్యేక స్నానాల గది, విశ్రాంతి గది, కర్మకాండల గది, స్త్రీలు, పురుషులకు వేరు వేరుగా మరుగుదొడ్లు, మృతుల బంధువులునిద్ర చేసేందుకు, అద్దె ఇళ్ల వారు శవాన్ని ఉంచేందుకు గదులు, చివరకు కట్టెలకు సైతం గదిని స్మశాన వాటికలోనే ఏర్పాటు చేశారు. ఆఖరి మజిలీల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ స్మశాన వాటికను నిర్వహిస్తోన్నారు. మృతుల దహన సంస్కారాలకు రూ.6వేలు, గుంత తీసి పూడ్చినందుకు రూ.3వేలు, ఏసీ మార్చురీ బాక్సుకు రూ.1500/-లుగా నిర్ణయించి ఆ మేరకు బోర్డులు సైతం ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో ఈ స్మశాన వాటికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

## రాష్ట్రప్రగతికి అడ్డుపడుతూ... తప్పుడు మెయిల్స్ పెట్టేవారు ప్రజలకు అవసరమా? : ప్రత్తిపాటి

**రైతుల్ని ఏడిపించినందుకే జగన్ కు ప్రతిపక్షహోదా దక్కలేదు.**

**- దుర్మార్గపు ఆలోచనలున్న నాయకుడు జగన్... ఆయనతో రాష్ట్రానికి, ప్రజలకు ఎప్పటికైనా ప్రమాదమే.**

**- చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతుంటే, ఇప్పటికీ తప్పుడు ప్రచారం చేసే జగన్ ను ఏంచేయాలో ప్రజలే చెప్పాలి.**

**- సూపర్-6 అమలుతో జగన్ తట్టాబుట్టా సర్దుకొని దేశం విడిచిపోతాడు.**

**- మనం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే సమాజం జగన్ చెప్పే చెడునే నమ్ముతుంది.**



యడ్లపాడు ఆగస్టు 2 (లక్ష్యం న్యూస్): నియోజకవర్గంలోని 21,614 మంది రైతులకు అన్నదాతాసుఖీభవ కింద రూ.15.13కోట్లు అందించామని, కౌలురైతులు సహా ప్రతి రైతుకు ప్రభుత్వ సాయం తప్పక అందుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. జగన్ రైతుభరోసా పేరుతో రైతుల్ని దగా చేశాడని, అరకొరగా కేవలం రూ.7,500లు మాత్రమే ఇచ్చాడని, మరోఏడాది రూ.6,500లతోనే సరిపెట్టాడన్నారు. కూటమిప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా రూ.14వేలు ఇస్తుందని, కేంద్రసాయం రూ.6వేలు కలిపి మొత్తం రూ.20వేలు మూడువిడతల్లో అందిస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు మండల కేంద్రంలో ప్రభుత్వం సగర్వంగా ప్రారంభించిన అన్నదాతా సుఖీభవ పథకంలో భాగంగా రైతులకు చెక్కులు అందించిన ప్రత్తిపాటి అనంతరం వారితో కలిసి కాడెడ్లు, అరకలతో చేపట్టిన ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం రైతుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

పెట్టుబడులు రాకుండా తప్పుడు మెయిల్స్ పెట్టేవారిని ఏంచేయాలో ప్రజలే ఆలోచించాలి

చంద్రబాబు రేయింబవళ్లు రాష్ట్రం కోసం శ్రమిస్తుంటే, పెట్టుబడులు, కంపెనీలు రాకూడదనే దురుద్దేశంతో తప్పుడు మెయిల్స్ పెట్టేవారిని ఏంచేయాలో ప్రజలే ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. జగన్... వైసీపీ నేతలు తలకిందులుగా తపస్సు చేసినా.. తాననుకున్నది పూర్తిచేసేవరకు చంద్రబాబు విశ్రమించరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. సూపర్-6 ఆఖరి పథకం అమలుతో జగన్ తట్టాబుట్టా సర్దుకొని దేశం విడిచి పోవడం ఖాయమన్నారు. మంచి ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే సమాజం కూడా జగన్ చెప్పే చెడునే నమ్ముతుందన్నారు. దుర్మార్గపు ఆలోచనలుచేసే జగన్ వంటి వ్యక్తి రాష్ట్రానికి, ప్రజలకు ఎప్పటికైనా ప్రమాదమేనని ప్రత్తిపాటి తెలిపారు.

వైసీపీ నాయకులు ఎవరూ ప్రజలకు అండగా నిలవలేదు

కౌలురైతులకు ప్రభుత్వం త్వరలోనే గుర్తింపు కార్డులు అందించి, వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందించేలా చేస్తుందన్నారు. ముక్కూ ముఖం తెలియనివారిని తీసుకొచ్చి, వైసీపీ నియోజకవర్గంలో పోటీచేయిస్తోందని, వారంతా అడ్రస్ లేకుండా పోయారుతప్ప, ఎప్పుడూ ప్రజలకు అండగా నిలవలేదన్నారు. చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ, నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకత్వాన్ని మాత్రమే టీడీపీ ఆదరించి ప్రోత్సహిస్తోందన్నారు. మన గురించి, మన ప్రాంతం గురించి తెలియనివారిని గెలిపిస్తే, వారు స్వార్థం చూసుకుంటారు గానీ, ప్రజల గురించి పట్టించుకోరని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. టీడీపీ ప్రభుత్వాల్లో రాష్ట్రానికి మంచిపేరు ఉండేదని, జగన్ పాలనలో రాష్ట్ర పరువు, ప్రతిష్ఠలు పూర్తిగా మంటగలిశాయన్నారు.

జగన్ తప్పుడు విధానాల వల్లే రైతులకు భూసమస్యలు

జగన్ తప్పుడు నిర్ణయాలు, అనాలోచిత చర్యల వల్లే రైతాంగం ఇప్పటికీ భూసర్వే సమస్యలతో అధికారుల చుట్టూ తిరుగుతోందన్నారు. రైతుల ఉసురు తగిలే జగన్ 11 స్థానాలకు పరిమితమయ్యాడన్న ప్రత్తిపాటి. వ్యవసాయం గురించి అవగాహన లేనివారు రైతులకు మేలుచేశామని చెప్పడం సిగ్గుచేటన్నారు. కూటమిప్రభుత్వం ఇచ్చే సామాజిక పింఛన్లు తీసుకునే ప్రతి ఒక్కరూ ఓటేస్తే, కూటమిపార్టీలు భారీ విజయం సాధిస్తాయన్నారు. చంద్రబాబు వంటి సమర్థుడు ఉంటేనే రాష్ట్రానికి, తమకు మేలుజరుగుతుందని వైసీపీసానుభూతిపరులు కూడా ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ నెలాఖరుతో సూపర్ -6 హామీలన్నీ చంద్రబాబు అమలుచేస్తాడని, మిగిలింది ఆడబిడ్డ నిధి ఒక్కటేనని అదికూడా త్వరలోనే అమలవుతుందన్నారు. చంద్రబాబు అందించే సంక్షేమపథకాలు చూడలేక, కడుపుమంటతో జగన్ రాష్ట్రం వదిలిపోవడం ఖాయమన్నారు. టీడీపీ నాయకత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పి, పార్టీపై, అధినాయకత్వంపై సదభిప్రాయం కలిగించాలన్నారు. నాయకుల్లో ఐక్యత లేకే గత ఎన్నికల్లో నియోజకవర్గంలో ఓడిపోయామన్న ప్రత్తిపాటి, ఇప్పటికైనా క్షేత్రస్థాయి నాయకత్వం ప్రభుత్వ పనితీరుపై మౌత్ పబ్లిసిటీ ఉధృతం చేయాలన్నారు. అన్నదాతా సుఖీభవ కార్యక్రమానంతరం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని బాలింతలకు ప్రత్తిపాటి పోషకాహార కిట్లు అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో జే విజయశ్రీ, ఇన్చార్జి ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, అగ్రికల్చర్ ఏడి శ్రీనివాసరావు, మూడు మండలాల వ్యవసాయ అధికారులు, టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తోట రాజా రమేష్, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తాటిపర్తి జయరామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు,జవ్వాజి మధన్, సొసైటీ చైర్మన్ లు మద్దినేని సుబ్బారావు, కుర్ర రత్తయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మద్దూరి వీరారెడ్డి, అంబటి సోంబాబు, ముద్దన నాగేశ్వరరావు, మద్దినీడి శివరామకృష్ణ, కందిమళ్లరఘు రామారావు, జరుగుల అజేశ్వరరావు, పోపూరి రామారావు,పోపూరి వెంకయ్య, పోపూరి రాఘవయ్య, పోపూరి వెంకట రత్తయ్య, పోపూరి నాగేశ్వరరావు, గోనుగుంట్ల శ్రీనివాసరావు, నక్క పోతురాజు,ఉప్పలపాటి శ్రీనివాసరావు, గోనుగుంట్ల రవి కిరణ్,గ్రామ, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి వర్యులు శ్రీ నితిన్ గడ్కరీ విజయవాడ శ్రీ దుర్గమ్మ దర్శనం - రాష్ట్ర అభివృద్ధికి సంకల్పం



కేంద్ర రవాణా, ఉపరితల రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీ ఈరోజు విజయవాడ పర్యటనలో భాగంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్రంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం ఆయన అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. గడ్కరీకి ఆలయ ఈవో శ్రీ వి.కె.సీనా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆశీస్సులు అందించగా, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి గడ్కరీతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వారిలో... సర్వశ్రీ సి.ఎం. రమేష్, ఎంపీ, బాపట్ల ఎంపీ టీ.కృష్ణ ప్రసాద్, సత్యకుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి, బి.సి. జనార్ధన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మంత్రి (రోడ్లు %ڡ% భవనాలు మరియు మౌలిక సదుపాయాలు %ڡ% పెట్టుబడులు) ౣ ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి ౣ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ నాయకులు పి.మాధవ్,ౣ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ౣ ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు మాకొద్దు అంటూ ఆందోళన .



దాచేపల్లి, ఆగస్టు 2(లక్ష్యం ప్రతినిధి).ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈరోజు దాచేపల్లి మండలం లోని పెదగార్లపాడు గ్రామంలో స్మార్ట్ మీటర్లు మాకు వద్దు అంటూ శనివారం సంతకాలు సేకరించారు.అదాని స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలపై భారం పడుతుందని, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అనుముల లక్ష్మీశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామం లోని కిరాణా షాప్ యజమాని రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ గతంలో మీటరు 20 నుంచి 25 యూనిట్లు కరెంటు కాలేదని ,స్మార్ట్ మీటర్ పెట్టిన తర్వాత 50 యూనిట్లు దాకా కాలుతుందని బిల్లులు కూడా రెట్టింపు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన తుమ్మేపల్లి కాశీ రావమ్మ కు సంబంధించిన ఇంటి విద్యుత్ బిల్లు గత నెల 247 రూపాయలు వస్తే అందులో 170 రూపాయలు ట్రూ అప్ చార్జీలు ఉన్నాయని, ఆ బిల్లుని పరిశీలించిన భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి జిల్లెల రాఘవరావు తెలిపారు. చిన్న బడ్డీ కొట్లో టీ కొట్టు పెట్టుకుంటే పురం శెట్టి ఆంజనేయులు అనే వ్యక్తి కిగతంలో 800 రూపాయల నెలకి వచ్చే బిల్లు స్మార్ట్ మీటర్ పెట్టిన తర్వాత ఇప్పుడు 1700 వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ కాలనీకి చెందిన మర్రి కంటి సుశాంత్ రావు మాట్లాడుతూ తమ కాలనీలో సోలార్ విద్యుత్తు బిగిస్తామని ఇంటికి 500నుండి1000 రూపాయలు వరకు వసూలు చేశారని తెలిపారు. గ్రామంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా 1000 సంతకాలు సేకరించడం చేపట్టినట్టు ప్రజాసంఘాల కార్యకర్తలు తెలిపారు. ఈనెల 5వ తేదీన స్థానిక సచివాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచికల కృష్ణ, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, కిలారి సాంబశివరావు, మిరియాల శ్రీను, చుండూరి గోవిందా చారి తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల మండల చర్మకార సేవా సంఘం అధ్యక్షుడుగా మంచికలపూడి...



మంగళగిరి ఆగస్టు 02(లక్ష్యం న్యూస్)దుగ్గిరాల మండల చర్మకార సేవా సంఘం అధ్యక్షునిగా మంచికలపూడి గ్రామానికి చెందిన మంచికలపూడి వెంకటేశ్వరరావు ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు ఉత్తర్వులు జారీ చేశారు. మంగళగిరి బాప్టిస్ట్ పేటలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా చేతుల మీదగా వెంకటేశ్వరరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బుల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చర్మ కారులు, డప్పు కళాకారులకు రెండు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలన్నారు. నూతనంగా చర్మ కారులు, డప్పు కళాకారులు పింఛన్లకు దరఖాస్తు చేసుకొనుటకు వెబ్ సైట్ ను ప్రారంభించాలన్నారు. మండలంలోని చర్మకారులు, డప్పు కళాకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి సంక్షేమ పథకాలు అందే విధంగా వెంకటేశ్వరరావు పనిచేయాలన్నారు. దుగ్గిరాల లో ఈనెల 9 వ తేదీన గుర్రం జాషువా విగ్రహం వద్ద జరిగే నియోజకవర్గ చర్మకార, డప్పు కళాకారుల సమావేశం కు నియోజకవర్గంలోని చర్మ కారులు, డప్పు కళాకారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా చర్మకార సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అద్దేపల్లి క్రిష్టాఫర్ పాల్గొన్నారు.

## సాక్షి టీవీ ప్రసారాలు నిలిపివేయడంపై ఆగ్రహించిన వైసీపీ ఇన్చార్జ్ వేమారెడ్డి.



మంగళగిరి ఆగస్టు 02(లక్ష్యం న్యూస్)ప్రభుత్వం ఒత్తిడితోనే సాక్షి టివి ప్రసారాలు ఆపివేయటం జరిగిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నా సాక్షి టీవీ ప్రసారాలు పునరుదించకపోతే ఇకపై కేబుల్ బిల్లులు చెల్లించము.గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి(%ణం=%) ఈరోజు ఉదయం తాడేపల్లి లోని తన కార్యాలయంలో సాక్షి టీవీ ప్రసారాలు ఆపివేయడం పై ఆగ్రహించివెంటనే సిటీ కేబుల్ ఆక్ట్ ,వి.డిజిటల్, ఎం.ఎస్.ఓ. లతో ఫోన్లో మాట్లాడటం జరిగింది. ఏ హక్కుతో సాక్షి టీవీ ప్రసారాలు నిలిపివేశారు. సాక్షి టీవీ ప్రసారాలు నిలిపి వేయడం సరికాదు. సత్యాలను వెలికి తీసే సాక్షి టీవీ ప్రసారాలను ఆపడం సరికాదు.

మీరు కచ్చితంగా సాక్షి ప్రసారాలను పునరుద్ధరించాలి. లేకపోతే మంగళగిరి నియోజవర్గం మొత్తం ఈ నెల నుండి కేబుల్ బిల్లులు చెల్లించి వద్దని పిలుపునిస్తా. లేదా కొత్త సెటప్ బాక్స్ లో తీసుకోమని చెబుతా. ప్రభుత్వం ఒత్తిళ్ల వల్లే మేము సాక్షి టీవీ ప్రసారాలు ఆపడం జరిగింది. మమ్మల్ని ఇబ్బంది గురి చేస్తున్నారు. మేము సాక్షి టీవీ ప్రసారాలు ఆపకుండా ఉండటంతో రెండు రోజులు కరెంటు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేశారు. అందువలనే సాక్షి టీవీ ప్రచారాలను ఆపడం జరిగింది.

## 33 వ వార్డులో పేద మహిళ వైద్యానికి వాసుపల్లి రూ.5000 ఆర్థిక సాయం కళింగ కోమటి కి చెందిన నారాయణమ్మను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 2 ::దక్షిణ నియోజకవర్గ ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేద మహిళ వైద్యానికి రూ. 5000 ఆర్థిక సాయం చేశారు. 33 వ వార్డులో కళింగ కోమటి కులానికి చెందిన నారాయణమ్మ గుండె, దీర్ఘకాలిక వ్యాధులతో గత కొన్నేళ్లుగా మంచాన పడ్డారు. వార్డు అధ్యక్షుడు ముత్తాబత్తుల రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి ఇంటికి వెళ్లి పరామర్శించి సొంత నిధులతో 5000 నగదు ను అందజేశారు. మెడికల్ పరంగా ఎటువంటి సహాయం కావాలన్నా తనని సంప్రదించవచ్చుననీ ఆమెకు భరోసా కల్పించారు. గెలిచినా ఓడిన దక్షిణ నియోజకవర్గ పేద ప్రజలకు తాను ఎప్పుడూ అండగా ఉంటాననీ అన్నారు. బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలు, క్రైస్తవ సోదరులు అన్ని మతాలు కలిగిన తమ నియోజకవర్గ ప్రజలతో తనకి విడదీయరాని బంధం ఏర్పడిందన్నారు. వారి కష్టసుఖాలలో తోడుగా ఉంటానని వాసుపల్లి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పచ్చరపల్లి రాము, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రవీంద్ర భారతి , సౌత్ కల్చరల్ వింగ్ అధ్యక్షుడు సూర్య నాయుడు మహిళా నాయకులు హేమ , కొల్లు సత్యవతి శ్రీనివాసరావు సీనియర్ నాయకులు,మత్స్యకార నాయకుడు చోడీపల్లి శివకుమార్, బుర్లు చిన్న ,హరి, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి సుబ్బారావు సంస్మరణ సందర్భంగా వృద్ధులకు అన్నదానం..



చిలకలూరిపేట ఆగస్టు 2 (లక్ష్యం న్యూస్):జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో వున్న సాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలో మాజీ ఏజిపి దాసరి చిట్టిబాబు తండ్రి సుబ్బారావు సంస్మరణ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లడుతూ సుబ్బారావు వ్యక్తిత్వం వివరించారు. ఈ కార్యక్రమంలో దాసరి చిట్టిబాబు తో పాటు గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సభ్యులు వడ్లాన చంద్రం, రవి, కుల్లి రాజా, షేక్ బాజీ , అహరోను, బత్తుల విక్రమ్, బ్రహ్మయ్య, ఆశ్రమ నిర్వాహకురాలు అమీనా తదితరులున్నారు.

## విఎంఆర్డిఏ కన్వెన్షన్ సెంటర్ ను పరిశీలించిన కార్పొరేటర్ ముమ్మన దేముడు



పెందుర్తి, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 2 :: పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి లో విఎమ్ఆర్డిఏ నిధులు 8.23 కోట్ల రూపాయలతో జరుగుతున్న కన్వెన్షన్ సెంటర్ పనులను శనివారం నాడు పెందుర్తి బిజెపి నాయకులు %డ% స్థానిక జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పరిశీలించారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం దిన దినాన అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ ప్రాంత ప్రజలు ఏదైనా ఫంక్షన్ చేసుకోవాలన్నా వాతావరణం అనుకూలించక ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు,అలోచన చేసి ఈ ప్రాంతలో మోడల్ కన్వెన్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,ఈ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి సహకరించిన విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కు, కూటమి ప్రజా ప్రతినిధులకు, విఎంఆర్డిఏ ఇంజనీరింగ్ అధికారులకు, కార్పొరేటర్ ముమ్మన ప్రత్యేక అభినందనలు తెలిపారు,కార్యక్రమంలో విఎంఆర్డిఏ అధికారులు,కూటమి నాయకులు అప్పికొండ రాంబాబు,గంట్ల నరసింహమూర్తి,గోపాల్,కంచిబోయిన వెంకట సంతోష్,భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు

## చేసిన మంచి ప్రజలకు చెప్పండి..వారి మనసులు గెలవండి : ప్రత్తిపాటి



నాదెండ్ల ఆగస్టు 2 (లక్ష్యం న్యూస్)గ్రామ, మండలస్థాయి నాయకత్వం పార్టీపట్ల నిబద్ధతతో పనిచేసి, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నివర్గాలవారికి అందితే, ఏ ఎన్నికలో అయినా తెలుగుదేశం గెలుపు ఏకపక్షమేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. వైసీపీ సానుభూతిపరుల ఇళ్లకు వెళ్లి, అర్హులైన వారికి పథకాలు అందిస్తే, వారుకూడా ఆలోచన చేస్తారని, తమ భవిష్యత్, రాష్ట్రం గురించి ఆలోచించేవారిలో తప్పక మార్పువస్తుందని ఆయన తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి సంక్రాంతి పాడు, గొరిజవోలు గ్రామాల్లో పర్యటించారు. సంక్రాంతి పాడు పాఠశాలలో మొక్కలు నాటిన అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి, సామాజిక పింఛన్లు పంపిణీచేసి, ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు.

ప్రజలకు మంచిచేయడమేకాదు.. ప్రచారం కూడా చేయాలిచేసిన ...చేయబోతున్న అభివృద్ధి, జరుగుతున్న మంచి గురించి ప్రజలకు చెప్పుకోలేకనే గత ఎన్నికలలో టీడీపీ ఓడిపోయిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు మంచి చేయడంతో పాటు, వారి మనసులు గెలిచేలా ప్రచారం కూడా చేయాలని ప్రత్తిపాటి పార్టీ శ్రేణులకు సూచించారు. 2014-19లో రాష్ట్రవ్యాప్తంగా పథకాలు, అభివృద్ధి ఎవరూ చేయనంతగా చేసి కూడా, ప్రజల్ని మనవైపు తిప్పుకోవడంలో విఫలమయ్యామంటే, ఎక్కడ లోపముందో అందరూ ఆలోచించాలన్నారు. గ్రామనాయకులు అభిప్రాయబేధాలతో పార్టీకి పడే ఓట్లను పోగొట్టవద్దని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు అనుభవం, ఆయన పనితీరు వల్లే రాష్ట్రం ఏడాదిలోనే గాడిన పడిందన్నారు. జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం రిచేయడం చంద్రబాబుకు తప్ప, మరెవరికీ సాధ్యం కాదన్నారు. నిన్న ఒక్కరోజు రూ.10కోట్లకు పైగా పింఛన్లు అందించాం.. నేడు రూ.15కోట్లకుపైగా అన్నదాతా సుఖీభవ సాయం అందిస్తున్నాంసంక్రాంతిపాడులో 800 ఇళ్లుంటే, 577 ఇళ్లలోని వారికి పింఛన్లు వస్తున్నాయని, ప్రతినెలా రూ.23.60లక్షలు అందుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో 64లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. 1వ తేదీన ఒక్కరోజే నియోజకవర్గంలో రూ.10కోట్లకు పైగా పింఛన్ల పంపిణీ జరిగిందన్న ప్రత్తిపాటి, నేడు అన్నదాతా సుఖీభవ కింద 22వేలకు పైగా రైతాంగానికి రూ.15కోట్లకు పైగా ఆర్థికసాయం అందనుందన్నారు. తల్లికి వందనం సాయం దాదాపు రూ.30కోట్లవరకు అందిందన్నారు. ఉచిత గ్యాస్, ఉఛిత బస్సు ప్రయాణం, నిరుద్యోగభృతి, రేషన్ పంపిణీ, ఉచిత ఇంటిస్థలాలు, ఇళ్ల నిర్మాణం, కొన్నివర్గాలకు ఉచిత విద్యుత్, రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, యంత్రపరికరాలు అందించడం వంటి మరెన్నో పథకాలతో చంద్రబాబుప్రభుత్వం సంక్షేమం అమల్లో దేశానికే దిక్సూచిగా నిలిచిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, అరె వెంకటేశ్వర్లు, మురుకోట్ల సాంబశివరావు, మామిల్లపల్లి పోతురాజు, పోపూరి మస్తానరావు, గుర్రం స్వాములు, వేముల నాగేశ్వరరావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం



సింహాచలం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 2:: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణంఅత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# సామాజీక స్మగ్లర్లు పిన్నెల్లి సోదర్లు..!

**మా రపా.. రపా.. దాటికి తట్టుకోలేరు..!**

**జగన్ రెడ్డికి బ్రహ్మారెడ్డి మాస్ వార్నింగ్"**

**వరికపూడిశెల పూర్తి చేస్తాం!**

**అన్నదాత సుఖీభవ అమలు చేశాం..**

**రైతుల హర్షాతిరేకాలతో మురిసిన ముటుకూరు..!**



దుర్గి : ఆగస్టు 02 శనివారం ( లక్ష్యం న్యూస్)రెండు దశాబ్దాలుగా పిన్నెల్లి సోదర్లు దోపిడి దొంగలు మాదిరిగా మాచర్ల నియోజకవర్గంపై పడి అన్నీ వర్గాల వారిని దోచుకున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు. మరోవైపు గతంలో దశాబ్దాలుగా ఫ్యాక్షన్, నక్సలిజం నియోజకవర్గంలో రాజ్యమేలడంతో ఈ ప్రాంతం మరింత వెనకబడిందని వాపోయ్యారు. శనివారం మండల కేంద్రంలోని ముటుకూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన అన్నదాత సుఖీభవ %-% పీఎం కిసాన్ యోజన్ పథకాల అమలు కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమం జరిగే ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రకృతి వ్యవసాయం స్టాల్స్ ను సందర్శించారు. ప్రకృతి సిద్ధంగా వివిధ రకాల పండ్లు, కూరగాయాలను పండించేందుకు తీసుకుంటున్న యాజమాన్య పద్దతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ, ఏపీ సీఎం చంద్రబాబుల ప్రసంగాలను ఎల్ఈడీ స్క్రీన్ పై ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి పెద్ద పీఠ వేసేలా కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోందని చెప్పారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా అన్నదాత సుఖీభవ నగదును రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఏక కాలంలో 38 వేల 885 మంది రైతుల ఖాతాల్లో రూ. 27.18 కోట్లను ప్రభుత్వం జమ చేసిందని ఆయన పేర్కొన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో రైతుల మోముల్లో సంతోషాలు వెల్లివిరుస్తుంటే.. గత వైసీపీ పాలనలో జరిగిన దగా కోరు చర్యలు వలన రైతు నిండా మునిగారని స్పష్టం చేశారు. పరదాల మాటునా జగన్ అడ్డగోలు విధానాలతో రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ సర్వనాశనం అయ్యాయని ఆయన వివరించారు.

మా రపా.. రపా.. దాటికి తట్టుకోలేరు..!

సంఘ విద్రోహ శక్తులకు కొమ్ము కాస్తూ.., వారిని కాపాడేందుకు జగన్ రెడ్డి ఓదార్పు యాత్రల్లో రపా రపా అని రెచ్చగొట్టే పదజాలంతో చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపనీయమని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. మా రపా రపా దాటికి మీ ముష్కర మూకలు తట్టుకోలేవని మాస్ వార్నింగ్ ఇచ్చారు. అభివృద్ధి విఘాతం కలిగించే చర్యలు వలన నష్టపోతామని అధినేత చంద్రబాబు మాటకు కట్టబడి సమయమనం పాటిస్తున్నమన్నారు. త్వరలో జగన్ కు 7.0 పేరుతో ఊచలు లెక్కపెట్టడం ఖాయమని ఎద్దేవా చేశారు. స్కీముల పేరుతో చేసిన స్కాంలు ఇప్పుడు జగన్ మెడకు చుట్టుకుంటున్నాయని.., ఇప్పటికే అనుచర గణం జైలు ఊచలు లెక్కపెడుతున్నారని విమర్శించారు. అంతేకాక ఎదురు దాడులతో సమాజంలో మార్పును చూడలేం అని .., సమయమనం పాటిస్తుంటే.. రాక్షస వైసీపీ మూకలు రాష్ట్రంలో రెచ్చిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వరికపూడిశెలను పూర్తి చేస్తాం ..!

వరికపూడి శెల ప్రాజెక్టును పూర్తి చేసి.., పల్నాడు ప్రజలకు అంకితం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నాయని ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటించారు. ఇప్పటికే ఫారెస్ట్ క్లియరెన్స్ కు అవసరమైన నిధులు విడదల చేసి.., పనుల ప్రారంభోత్సవానికి ఉన్న అడ్డంకులను తొలగించామన్నారు. ఫేజ్ -1, ఫేజ్ -2 పనులను పూర్తి చేసి.., పల్నాడు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. రూ. 1200 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకు త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదిగా శంకుస్థాపన జరుగుతోందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర సాధన దిశగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు

**రాష్ట్ర చరిత్రలో మరిచిపోలేని పథకం అన్నదాత సుఖీభవ**

**జిల్లా స్థాయి కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిపాల్గొన్న పల్లా శ్రీనివాసరావు,విష్ణుకుమార్ రాజు, కోన తాతారావు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

**జిల్లాలో 18,573 మంది రైతులకు రూ.12.9065 కోట్ల పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధుల విడుదల**



విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధిఆగస్టు 02 ః 2047 ఏ విజన్ ప్రణాళికకు అనుగుణంగా స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, దానిలో భాగమే అన్నదాత సుఖీభవ అని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, పెట్టుబడుల దృష్ట్యా అమలు చేస్తున్న ఈ పథకం వల్ల విశాఖపట్టణం జిల్లాలో 18,573 మంది లబ్ధి పొందుతున్నారని, రూ.12.9065 కోట్ల ప్రయోజనం కలుగుతుందని వివరించారు. గాజువాక నియోజకవర్గం నుంచి 577 మంది రైతులకు లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధుల విడుదల జిల్లాస్థాయి కార్యక్రమం గాజువాక తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని ఉద్ఘాటించారు. 2047 స్వర్ణాంధ్ర సాధనకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని, చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విశాఖ అంటే పీఎం, సీఎం, డిప్యూటీ సీఎంలతో పాటు నాకు కూడా ప్రత్యేక అభిమానం అని మంత్రి గుర్తు చేశారు. ప్రత్యేక జీవోలు తీసుకురావటం ద్వారా భూముల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షించి, యువతకు ఉద్యోగాలు, ఉపాధిని ఉద్దేశించి పరిశ్రమలకు, కంపెనీలకు భూ కేటాయింపులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. సీఆర్జెడ్ ఆక్రమణలపై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే, ఉత్తర ఎమ్మెల్యే, డీసీసీబీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ లతో కలిసి రైతులకు రూ.12.9065 కోట్ల విలువ కలిగిన మెగా చెక్కును రైతులకు అందజేశారు.

ఇచ్చిన ప్రతి హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది ః పల్లా శ్రీనివాసరావు

గాజువాకలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించటం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇచ్చిన ప్రతి హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేశామని గుర్తు చేశారు. అర్బన్ ప్రాంతంలో కూడా వినూత్న రీతిలో ఫలాలను అందించే పంటలను (పెరటి మొక్కల రూపంలో) సాగు చేయాలని హితవు పలికారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కేవలం పథకాలు వస్తున్నాయని కాకుండా... లక్ష్యంతో వ్యవసాయాన్ని చేయాలని ఎమ్మెల్యే అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఫలాలు అందేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణాంధ్ర సాధన దిశగా పయనిస్తున్నామని, త్వరలోనే ఆ కల సాకారమవుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. సంపదను సృష్టించే విధంగా వినూత్న రీతిలో పథకాలు అమలవుతున్నాయన్నారు. పెట్టుబడులు రాకుండా కొంతమంది ఇతర దేశాల కంపెనీలకు తప్పుడు మెయిల్స్ పెట్టడం శోచనీయమన్నారు. ధనార్జనే లక్ష్యంగా కొంతమంది మద్యం వ్యాపారం చేశారని, దానివల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బదిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం... మానవత్వంతో పని చేస్తోందని గుర్తు చేశారు.

పథకాల వల్ల పేదలకు, రైతులకు లబ్ధి ః విష్ణుకుమార్ రాజు

ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల వల్ల పేదలకు, రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇన్చార్జి మంత్రికి విశాఖపట్నం అంటే ప్రత్యేక అభిమానం.. చాలా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతారు.. అన్ని విషయాలపై సమీక్షిస్తారని గుర్తు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఐక్యతను చాటి చెప్పిందన్నారు. కేంద్రం అందిస్తున్న రూ.6,000కి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.14,000 కలిపి అందిస్తోందని గుర్తు చేశారు. రాష్ట్రంలో నేడు 3,174 కోట్ల నిధులను తొలి విడతగా రైతుల ఖాతాల్లో జమ చేయటం హర్షణీయమన్నారు. లిక్కర్ స్కాం ద్వారా ప్రజల నిధులను కొంతమంది దోచుకున్నారు... వారికి శిక్ష తప్పదని ఎమ్మెల్యే అన్నారు.

కూటమి సర్కారులో సుపరిపాలన అందుతోంది ః డీసీసీబీ ఛైర్మన్

అనంతరం డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ కూటమి సర్కారులో ప్రజలకు సుపరిపాలన అందుతోందని, అభివృద్ధి సంక్షేమ పథకాలు చక్కగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం, పీఎం కిసాన్ (6,000), అన్నదాత సుఖీభవ(14,000) కలిపి మొత్తం రూ.20,000 ఏడాదికి అందించటం అభినందనీయం అని అన్నారు.

రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది ః జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకాల కింద మొత్తం 18,573 మంది రైతులు లబ్ధిపొందారని తెలిపారు. వారిలో 18,100 మందికి పీఎం కిసాన్ వచ్చిందన్నారు. మిగిలిన 473 మందికి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ అందించిందని గుర్తు చేశారు. జిల్లాలోని రైతులకు అందుతున్న రూ.12.9065 కోట్ల సాయం నేరుగా వారిగా ఖాతాల్లో జమ అవుతుందని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు, పెట్టుబడులకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. పీఎం కిసాన్ తో కలిపి ఏడాదికి రూ.20,000 అందుతాయని వివరించారు. అన్నదాత సుఖీభవతో పాటు పొలం బడి ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలవుతున్నాయని, వాటి వల్ల పేదరికం పోవటమే కాకుండా.. 2047 స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే తలసరి ఆదాయంలో మొదటి స్థానంలో ఉన్న విశాఖ ఇలాంటి రైతు సంక్షేమ పథకాల వల్ల మరింత పురోగతి సాధిస్తుందని కలెక్టర్ అన్నారు.

కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ నల్లి గోవింద రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, సహాయ సంచాలకురాలు, మండల వ్యవసాయ అధికారిణి, స్థానిక తహశీల్దార్ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఎ.పి.ఐ.ఐ.సి ప్రభుత్వ రంగా సంస్థకు అప్పగించిన స్థల సేకరణ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే: పి గణబాబు



గోపాలపట్నం,లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 2:: పశ్చిమ నియోజకవర్గం గోపాలపట్నంలో పద్మనాద్ నగర్, వెంకటపురం గ్రామ నందు ఏం.ఎస్.ఏం.ఎ ఫ్లాట్ టెడ్ ఫ్యాక్టరీ కొరకు ప్రభుత్వ భూమిని (1.45 ఎకరాలు) ను రెవెన్యూ అధికారులు ఎ.పి.ఐ.ఐ.సి ప్రభుత్వ రంగా సంస్థకు అప్పగించిన స్థల సేకరణ ప్రాంతాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ పి.గణబాబు స్థల పత్రాన్ని గణబాబు ఆధ్వర్యంలో లిరెవెన్యూ అధికారులు ఎ.పి.ఐ.ఐ.సి అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా పి.గణబాబు మాట్లాడుతూ ఏం.ఎస్.ఏం.ఎ ఫ్లాట్ టెడ్ ఫ్యాక్టరీ ద్వారా కూటమి ప్రభుత్వం లో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి మధ్యతరగతి వారిని వ్యాపార రాస్తులుగా చేసి ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ పరిశ్రమలు ఉపయోగకరంగా వుంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గోపాలపట్నం మండల తహసీల్దార్ రమేష్ 90 వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ,ఎ.పి.ఐ.ఐ.సి జోనర్ మేనేజర్ ఎ.సింహాచలం కూటమి నేతలు లిదాడి రమేష్ నాయుడు , నరిపిన్ని సత్తిరాజు , నందవరపు సోములు , కంపర ఆనంద్ , బొడ్డేటి విజయ్ , శరగడం అరుణ్ కుమార్ , నరవ అనూష , పట్నాల అరుణ్ , నగపల్లి లత , దాడి సురేష్ , గవ్వ భాస్కర్ , గొంతున శ్రీను , గొంతున బాబు , దివాకర్ , జి.రాజు , డి.జెడ్.ఎమ్ ఎ.కిషోర్ మనేజర్స్ లోహికుమార్ , పవన్ కుమార్ , మొదలగున్నవారు పాల్గున్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 03 ఆగస్టు 2025

# ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అండగా నిలవాలి

**పారిశుద్ధ్య కార్మికులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలి**

**జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**




విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 02 ః ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వారికి అన్ని రకాల అవకాశాలను కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను చేరువ చేయాలని సూచించారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా విజిలెన్స్ %డ% మానటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జిల్లా రెవెన్యూ అధికారి బి.హెచ్. భవానీ శంకర్, విశాఖపట్నం ఆర్డీవో శ్రీలేఖ, ఏసీపీలు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, విజిలెన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.సమావేశంలో భాగంగా ఇప్పటి వరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను సాంఘిక సంక్షేమ శాఖ డీడీ వివరించారు. ఇన్వెస్టిగేషన్ దశలో 147, పెండింగ్ ట్రయిల్ లో 695 కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో నమోదైన కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు. బాధితులకు నిర్ణీత కాలంలో నష్టపరిహారం చెల్లించాలన్నారు. మిగిలిన వారికి రావాల్సిన నిధుల కోసం ప్రపోజల్స్ పంపించాలని సూచించారు. డివిజన్, మండల స్థాయిల్లో సివిల్ రైట్స్ డేలను నిర్వహించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ, దర్యాప్తు విషయంలో జాగ్రత్త వహించాలని, బాధితులకు అండగా నిలవాలని అధికారులకు సూచించారు.పారిశుద్ధ్య కార్మికులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలిజిల్లాలో వివిధ సంస్థల్లో, కంపెనీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అధికారులు అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని శనివారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సఫాయి కర్మచారీ సమావేశంలో కలెక్టర్ సూచించారు. ప్రత్యామ్నాయ ఉపాధి పొందేందుకు గాను రుణ సదుపాయం కల్పించాలని, గృహ నిర్మాణ పథకాల్లో ప్రాధాన్యత ఇచ్చి సహకరించాలన్నారు. పని ప్రాంతాల్లో వారికి ప్రత్యేక వసతులు కల్పించాలని చెప్పారు. స్టీల్ ప్లాంట్, రైల్వే పరిధిలో సఫాయి కర్మచారీల సమస్యలపై సభ్యులు కొన్ని సమస్యలను ప్రస్తావించగా సానుకూలంగా స్పందించి చర్యలకు ఉప క్రమించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్డు 28లో కార్మికులకు జీతాలు చెల్లించలేదని కమిటీ సభ్యుడు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.మావేశాల్లో వివిధ విభాగాల అధికారులు, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, రాంబాబు,ఆంజనేయ, మాలతి పాల్గొన్నారు.

# దుకాణానికి పరిశ్రమ కి తేడా తెలియని వ్యక్తి అమర్నాథ్

**టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి**



విశాఖపట్నం,లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 2::వైసీపీ నేత అమర్నాథ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమర్నాథ్ సర్పంచ్ కి తక్కువ ,వార్డ్ మెంబర్ కి ఎక్కువ అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో విశాఖ లో ఒక్క ఐటీ కంపనీ అయిన పెట్టారా అని ప్రశ్నించారు.రాజధాని పేరుతో విశాఖ లో ఐటీ పరిశ్రమలను ఖాళీ చేయించారు.వైసీపీ అరచకాలను గ్రహించి 11 సీట్లుకె రాష్ట్ర ప్రజలు పరిమితం చేశారు అని అన్నారు. అమర్నాథ్ కు రాజకీయ భిక్ష పెట్టింది టీడీపీ.చిన్న వయస్సు లో అమర్నాథ్ కు చంద్రబాబు కార్పొరేటర్ సీటు ఇచ్చారని మర్చిపోయి ఈరోజు చంద్రబాబును విమర్శిస్తున్నారుషాప్ కు పరిశ్రమ కు తేడా తెలియని వ్యక్తి అమర్నాథ్.అమర్నాథ్ కోడిగుడ్డు మంత్రిగా రాష్ట్రానికి సుపరిచితం అని వ్యంగ్యంగా అన్నారు.గతం లో విదేశీ పర్యటన కు వెళ్లిన జగన్ ఎన్ని పరిశ్రమలు తెచ్చారో అమర్నాథ్ చెప్పాలని డిమాండ్ చేశారు.వైసీపీ నాయకులు వ్యవహారశైలి మార్చుకోకపోతే కేవలం ఒక్క సీటు కె పరిమితం అవుతారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సర కాలంలోనే సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి చేస్తుంది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతుంది.సీఎం చంద్రబాబు రాయలసీమను రతనాల సీమాగా మారుస్తున్నారని అన్నారు.అమర్నాథ్ అన్ని తెలుసుకొని మాట్లాడాలి లేకపోతే ప్రజలే మరింత బుద్ధి చెబుతారని అన్నారుసీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లను విమర్శించే స్థాయి అమర్నాథ్ కు లేదు.దమ్ముంటే అమర్నాథ్ చర్చకు రావాలి కూటమి ఏమి చేసిందో చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. నువ్వు చర్చకు రాకపోతే కాగితం పులిలా మిగిలిపోతావని అన్నారుకూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపులు లేవు. తప్పు చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి.జాబ్ కెలాండర్ పేరుతో యువతను మోసం చేశారు.యువత ను గంజాయికి, మత్తుపదార్దాలు కు బానిసలను చేశారు అని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది.వైసీపీ నాయకులు ఎప్పుడు వచ్చిన చర్చకు మేము సిద్దంగా ఉన్నాము అని సవాల్ విసిరారు.

# పర్యావరణ హిత రాఖీలనే వినియోగించండి - దేశీయ విత్తనాలతో రాఖీలు తయారీ పై విద్యార్థులకు అవగాహన

**- పర్యావరణ హితంగా జీవించండి**

**- మన ఆరోగ్యం మన జీవన విధానంతో ఉంటుంది**

**- శ్రీరంజని, స్టేట్ జెసి ఎస్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి.**



విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 02.విశాఖపట్నం : పర్యావరణ హిత రాఖీలనే వినియోగించండి అని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర జాయింట్ ఎన్విరాన్మెంటల్ చీఫ్ సైంటిస్ట్ శ్రీరంజని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం విశాఖపట్నం నగరంలో మాధవధార లోని కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ కార్యాలయం లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ నేతృత్వంలో మురళి మాధవ విద్యాలయం, శ్రీ విద్యా వికాస స్కూల్ విద్యార్థులతో దేశీయ విత్తనాలతో రాఖీ లు చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశీయ విత్తనాలతో రాఖీలు ఆరోగ్యకరం అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించండి అని కోరారు. ప్రకృతి ఆధారత ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవాలన్నారు. మన ఆరోగ్యం మన జీవన విధానంతో ముడిపడి ఉంటుందని వివరించారు.
కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ముకుంద మాట్లాడుతూ విద్యార్థులలో పర్యావరణ స్పృహ ఉండాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ పట్ల నిరంతరం విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. పలు పర్యావరణ దినోత్సవాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర చాలా ఉందన్నారు. విత్తన రాఖీలు తయారు చేయడం, మహా వృక్షాలకు వృక్షాబంధనం చేయడం ద్వారా సమస్త జనావళికి పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, వనమాలి సిటిజి సంస్థల అడ్మిన్లు మళ్ళ సరిత అరవల అరుణ, యాక్షన్ ఎయిడ్ కర్ణాటక సంస్థ అనకాపల్లి ఫెసిలిటేటర్ కృష్ణకుమారి, మినియేచర్స్ ఆర్టిస్ట్ రమాదేవి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం, కోఆర్డినేటర్ జె రాజేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు మాట్లాడారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సీడ్ రాఖీలు తయారు చేశారు

## స్మార్ట్ మీటర్ల ను బిగిస్తే పోరు తప్పదు

**వామపక్ష పార్టీల హెచ్చరిక**




విశాఖపట్నం, గాజువాక లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 02:స్మార్ట్ మీటర్ల ను బిగిస్తే పోరు తప్పదని ప్రజా సంఘాలు స్పష్టం చేసాయి. శనివారం బీ.హెచ్.పి.వి వద్ద గల విద్యుత్ ఏ.డి.ఈ కార్యాలయం వద్ద వామ పక్ష పార్టీల ఆధ్వర్యం లో భారీ ధర్నా జరిగింది. ధర్నా నుద్దేశించి సిపిఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ వామ పక్ష పార్టీల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు ఈ రోజు ధర్నాలు నిర్వహిస్తున్నామని అన్నారు . అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపు వల్ల పేద, మధ్య తరగతి వర్గాలపై పెను భారం పడుతుందని అన్నారు . తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ ల బిగింపు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం గాజువాక డివిజన్ కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జిలతో ప్రజలు సతమత మవుతుంటే కొత్తగా స్మార్ట్ మీటర్ల ను బిగించడమంటే ప్రజల గొంతు నొక్కడమే నని విమర్శించారు . ఇంకా ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కె. వన జాక్షి , ఏ.ఐ. వై.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అచ్యుత రావు , సీపీఐ నాయకులు పి.దుర్గా రావు, పిల్లా పద్మ,సిపిఎం నాయకులు గొలగాని అప్పా రావు , లోకేష్ , ఐద్వా నాయకురాలు కె.సంతోషం తో పాటు పలువురు వామ పక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆగస్టు 4న జర్నలిస్టుల డిమాండ్స్ డే విజయవంతం చేయండి



విశాఖ,అక్కయ్యపాలెం లక్ష్యం ప్రతినిధిఆగస్టు 2:వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆగస్టు 4వ తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. సుదీర్ఘకారంగా పెండింగ్ లో వద్ద జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపు, పెన్షన్ చెల్లింపు, అక్రిడిటేషన్ల జారీకి వీలుగా కొత్త జీవో తీసుకురావడం, మీడియాలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల అవార్డులను ప్రధానం చేయడం, రాష్ట్ర కేంద్రంలో వృద్ధ జర్నలిస్టుల కోసం ఓల్డ్ ఏజ్ హోం నిర్మాణం తదితర అంశాలపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కోరుతోంది. ఫెడరేషన్ జిల్లా శాఖలో అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్లకు ఆయా సమస్యలపై వినతి పత్రాలను అందించాలి. జిల్లాల్లో పర్యటనలో ఉన్న మంత్రులకు తప్పనిసరిగా వినతిపత్రం అందించాలి. అన్ని జిల్లా శాఖలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. గంట్ల శ్రీను బాబు జాతీయ జర్నలిస్ట్ ల సంఘము కార్యదర్శిపి,, నారాయణ్ విశాఖపట్నం అధ్యక్షులుజి,, శ్రీనివాస్ రావుకార్యదర్శి

## కలెక్టరేట్లో తెలుగు నాటక రంగ ప్రముఖులు బళ్లారి రాఘవ జయంతి



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 02: విశాఖపట్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ తెలుగు నాటక రంగంలో బళ్ళారి రాఘవ సేవలను గుర్తు చేసుకున్నారు. నాటక రంగంలో సంచలనాలు సృష్టించి, సినిమా రంగం వైపు వెళ్లి గొప్పనటులుగా గుర్తింపు పొందారన్నారు. తెలుగు, ఇంగ్లీషు, కన్నడ, హిందీ భాషలన్నింటిలోనూ రాఘవ నటించారని వివరించారు. కళా రంగానికి ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా 1981లో తపాలా బిళ్లను విడుదల చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు కలెక్టరేట్ లోని పలు విభాగాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొని రాఘవ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## అంగన్వాడి ఫోన్లను ఆగస్టు 4వ తారీఖున సిడిపిఓ లకు ఇచ్చేస్తాం .- ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్



విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 02.విశాఖపట్నం : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆగస్టు నాలుగో తారీఖున పనిచేయని అంగన్వాడీ ఫోన్లను సిడిపిఓ లకు అందజేస్తామని పిడి గారికి వినతి పత్రం ఇచ్చాము. ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని, యాప్ ల పని భారం తగ్గించాలని, నెట్ స్పీడ్ గా వచ్చే సెల్ ఫోన్లు ఇవ్వాలని, పని ఒత్తిడిని తగ్గించాలని, వేతనాలు పెంచాలని, గ్రాట్యుటి చట్ట ప్రకారం ఇవ్వాలని మొదలగు డిమాండ్ల మీద రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసిన ఫలితం లేని కారణంగా ఫోన్లను వెనక్కి విచ్చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. కేవలం రికార్డు వర్క్ మాత్రమే ఆగస్టు 5 నుండి చేస్తామని పిడి గారికి తెలియజేశాము. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు లేవనెత్తిన న్యాయమైన సమస్యల్ని పరిష్కరించడంలో తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తోంది. ఈ వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 4 కార్యక్రమం చేపట్టాము. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు పి. మణి, కే వెంకటలక్ష్మి, కోశాధికారి కే పద్మావతి, అర్బన్ ప్రాజెక్ట్ నాయకులు శోభారాణి, తులసి, ఈశ్వరమ్మ, ఇందిరా, రమణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## రైతు సమస్యలు రైతులా పని చేస్తేనే తెలుస్తుంది - పొలంలో వరి నాట్లు వేసిన మంత్రి అనిత



విజయనగరం లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 02.విజయనగరం: ఆమె రాష్ట్రానికి మంత్రి. విజయనగరం జిల్లాకు ఇన్చార్జి మంత్రి కూడా. అయినప్పటికీ తన హోదాను పక్కన పెట్టి రైతుల సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా పొలంలోకి దిగారు. బురదలో అడుగులు వేస్తూ, స్వయంగా తన చేతితో వరి నాట్లు నాటారు. వ్యవసాయ కూలీలతో పొలం పనుల్లో పాలు పంచుకున్నారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఆమే రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి వంగలపూడి అనిత. గజపతినగరం మండలం బంగారమ్మ పేట వద్ద ఈ సంఘటన శనివారం జరిగింది.
మోకాళ్ల వరకు కూరుకుపోయే దమ్ము మడిలో మంత్రి అనిత కూలీల చేయి పట్టుకొని అడుగుతీసి అడుగు వేస్తూ, వారి కష్టాలను తెలుసుకుంటూ స్వయంగా వరినాట్లను వేయడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఒక ఎకరం పొలంలో నాట్లు వేయడానికి ఎంత సమయం పడుతుంది, ఎంత మంది పని చేస్తారు, రోజుకు ఎంత కూలీ సంపాదిస్తారు. తదితర విషయాలను మంత్రి ఆరా తీశారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శిలు గా నగరాజకుమారి, రాధిక



పొన్నూరు ఆగస్టు 2 (లక్ష్యం న్యూస్ )ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్ష కార్యదర్శులుగా నగరాజకుమారి ఎం. రాధికలు ఎన్నికయ్యారు. స్థానిక ఇన్నర్ వీల్ క్లబ్ కార్యాలయం నందు శనివారం జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులచే ఇన్స్టిలేషన్ ఆఫీసర్ కే .పద్మజ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ లో భాగంగా పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం ఫ్రెండ్షిప్ డే ను పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు . ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆటో మ్యూటేషన్ ప్రక్రియను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం ,లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 02: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కల్పించిన అద్భుత సౌలభ్యమైన ఆటో మ్యుటేషన్ ప్రక్రియ లో ఎటువంటి లోపాలు లేకుండా సజావుగా జరపాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శనివారం ఆయన రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిఐజి జి.బాలకృష్ణ , జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు తో కలసి పాత సూపర్ బజార్ ప్రాంగణంలోనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి స్వయంగా ఆటోమ్యుటేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా రిజిస్ట్రేషన్ స్టాంప్స్ డిఐజి బాలకృష్ణ గారితో మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో ఎన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తుల రిజిస్ట్రేషన్ కు సంబంధించి జరుగుచున్న దస్తావేజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆగస్టు 1వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కల్పించిన అద్భుతమైన సౌలభ్యం రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తులకు సంబంధించిన పేరు మార్పు ప్రక్రియ ఆటో మ్యూటేషన్ అని, అవి ఏకకాలంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుచున్నవి, లేనిది గమనించారు. దస్తావేజులకు సంబంధించి విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆటో మ్యూటేషన్ ఫీజులను చెల్లించుకుని రిజిస్ట్రేషన్స్ జరపాలని, అలాగే ఆస్తులకు సంబంధించి రిజిస్ట్రేషన్ సమయంలోనే జీవీఎంసీ కి చెల్లించవలసిన పన్నుల బకాయిలను రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు చెల్లించేలా గమనించిన అనంతరం రిజిస్ట్రేషన్ జరపాలని సబ్ రిజిస్ట్రార్ లకు సూచించారు.







అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చిన వారితో కమిషనర్ మాట్లాడుతూ ఏ ఏ రిజిస్ట్రేషన్లకు సంబంధించి రిజిస్టేషన్లు చేయించుకుంటున్నారని అడిగి తెలుసుకుని, ఇకపై ఆస్తులకు సంబంధించి రిజిస్ట్రేషన్లలో ఇంటి పన్ను పేరు మార్పు కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే ఏకకాలంలోనే జరిపే ప్రక్రియ సౌలభ్యాన్ని ప్రభుత్వం ప్రజలకు కల్పించిందని, వాటిని ప్రజలు వినియోగించుకోవాలని, ఆస్తులకు సంబంధించి దస్తావేజుల రిజిస్ట్రేషన్ జరిగిన అనంతరం ప్రత్యేకంగా ఇంటి పన్ను పేరు మార్పు కొరకు జీవీఎంసీ కార్యాలయాలను సందర్శించి సంప్రదించాల్సిన అవసరం లేదని, అలాగే దస్తావేజులు, దరఖాస్తులు సమర్పించాల్సిన అవసరం లేదని వారికి కమిషనర్ సూచించారు. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డి ఐ జి మాట్లాడుతూ ఆటో మ్యూటేషన్ కు సంబంధించి చిన్న చిన్న సాంకేతిక లోపాలను కమిషనర్ కు వివరించగా, ఆటో మ్యూటేషన్ కు సంబంధించి ఏవైనా సాంకేతిక లోపాలు, సమస్యలు సంశయాలు, సందేహాలు ఉన్న యెడల జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ లేదా సంబంధిత జోనల్ కమిషనర్లతో సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ప్రభుత్వం ప్రజలకు కల్పించిన ఆటో మ్యూటేషన్ ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా జరపాలని కమిషనర్ డీఐజీ కు సూచించారు . సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఆటో మ్యూటేషన్ జరుగుచున్న ప్రక్రియను తరచుగా సందర్శించి పరిశీలించేలా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు, ఇన్స్పెక్టర్లకు డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ శ్రీనివాస్ రావుకు ,జోనల్ కమిషనర్ కు కమిషనర్ ఆదేశిస్తూ ,త్వరలో మరో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తప్పకుండా సందర్శించి ఆటో మ్యూటేషన్ ప్రక్రియను పరిశీలిస్తానని డీఐజీ కి కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.











శనివారం సాయంత్రం మంగళగిరిలో నిర్వహించిన జాతీయ రహదారుల శంకుస్థాపన, ప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు.

## అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ - 2025 పథకాన్ని ప్రారంభించిందని ప్రభుత్వం నిర్ణయించిన అన్నదాతలకు పంట కాలం ఖర్చులు నిమిత్తం రైతులకు ఆర్థిక సహాయం చెక్కును అందజేసిన పెందుర్తి ఎమ్మెల్యే: పంచకర్ల రమేష్ బాబు



పెందుర్తి, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 2: ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకం హామీలోని ఐదు పథకాలను ఇంచుమించు పూర్తి చేసామని, ఇక ఒకే ఒక్క హామీ నెరవేరాల్సి ఉందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు.

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ సందర్భంగా ఈరోజు అనగా 02.08.2025 తేదీన పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అన్నదాతను సుఖీభవ అని ఆశీర్వదిస్తేనే ఈ ప్రపంచానికి తిండి దొరుకుతుందని ఆయన అన్నారు. దేశాన్ని పరిపాలించే ప్రధానమంత్రి దగ్గర నుండి రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రుల వరకు పేదవాడికి లబ్ధి చేకూరాలని చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం పేదలు, రైతులు, ఉద్యోగులు ఇలా ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని గుర్తు చేశారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడి కి ప్రతి పథకం అందాలని, రాజకీయాలు ఎన్నికల అనంతరం మరిచిపోయి నియోజకవర్గంలో ప్రతి పేద వాడిని తన వాడిగా భావించి రాజకీయం చేయడమే తనకు తెలుసు అన్నారు పెందుర్తి నియోజకవర్గంలోనీ మొత్తం మూడు మండలాలులో రైతులు 18590 మందికి మొదటి విడతగా 13 కోట్ల 72 లక్షలు అదేవిధంగా రెండవ విడత, మూడో విడత కలుపుకొని మొత్తంగా పెందుర్తి నియోజకవర్గానికి,38 కోట్ల 58 లక్షలు రూపాయల నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు మరి వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాలైన నర్సీపట్నం ,మాడుగులు, చోడవరం నియోజకవర్గాల్లో ఇక ఎన్ని వేలకోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేస్తుందో ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. రైతులందరికీ మొదటి విడతగా మంజూరైన చెక్కిన అందజేసి గౌరవ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రైతులతో కలిసి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించినలి జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు

ఈ కార్యక్రమంలో సబ్బవరం మండలం స్పెషల్ ఆఫీసర్ శ్రీ రామ మణి , మండల రెవెన్యూ అధికారి చిన్ని కృష్ణ , ఇంచార్జ్ ఎంపీడీవో శివ , సబ్బవరం అగ్రికల్చర్ ఆఫీసర్ పి సత్యనారాయణ , పరవాడ మండలం అగ్రికల్చర్ ఆఫీసర్, రమాదేవి , పెందుర్తి అగ్రికల్చర్ ఆఫీసర్ చంద్రావతి ,మండలం వైస్ ఎంపీపీ సరగడం ఝాన్సీ రాము , మండల పార్టీ అధ్యక్షులు కర్రి కనకరాజు ,ఎంపీటీసీ బయలుపూడి దేవుడు బాబు , ఎంపిటిసి సింగంపల్లి శ్రీనివాసరావు , ఎంపీటీసీ చైతన్య , తవ్వవానిపాలెం సర్పంచ్ బోకు సోమనాయుడు ,ఆస్కపిల్లి సర్పంచ్ కర్రీ నరసింగరావు , ఎంపీటీసీ అప్పలరాజు , సీనియర్ నాయకులు ఇందల రమణగారు, వంగలి గ్రామ సర్పంచ్ గణేష్ , బంతికొల్ల పద్మ ,రోమాల చంద్రశేఖర్ , తాటిపాముల శేఖర్ , జట్టి ప్రసాద్ , గొర్ల కుమార స్వామి ,కిల్లి వెంకట సత్యనారాయణ , బిజెపి నాయకులు గొటివాడ సామ్రాట్ , రెడ్డి రాము నాయుడు ,పల్లి మంగరాజు , కంచిపాటి రాంబాబు , రాపర్తి కిషోర్ , ఆర్ఎస్ నాయుడు, మొదలగు సబ్బవరం మండలం ఉమ్మడి ఎం డి ఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రముఖ నాటక రచయిత, నటుడు, బల్లారి రాఘవ గారి జయంతి సందర్బముగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి



విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 02.విశాఖపట్నం :బల్లారి రాఘవ 145వ జయంతి పురస్కరించుకొని నగర పోలీసు కమిషనరేట్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నగర పోలీసు కమిషనర్. ఈ సందర్భంగా బల్లారి రాఘవ గారిని స్మరించుకుంటూ %-% "బల్లారి రాఘవ తెలుగు నాటక రంగానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా అత్యంత గొప్ప సేవలు అందించిన మహానుభావులు. ఆయన రచనలు నేటికీ సమాజాన్ని చైతన్యపరుస్తున్నాయి. నాటక రూపంలో సామాజిక సమస్యలను ప్రదర్శిస్తూ ప్రజలకు స్పష్టమైన సందేశాలను అందించిన గొప్ప నాటకకారుడు" అని కొనియాడారు.

బల్లారి రాఘవ జీవిత విశేషాలను గుర్తు చేసుకుంటూ, ఆయన నటనలోని సహజత్వం, రచనలలోని సంస్కార బోధనలు, సామాజిక విలువలపై ఆయన నిబద్ధత గురించి విద్యార్థులకు, యువతకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పోలీసు కమిషనర్ తెలియపరిచారు.

ఈ కార్యక్రమం నందు సీపీ తో పాటుగా, డి.సి.పి(అడ్మిన్)కృష్ణ కాంత్ పటేల్,ఐ.పి.ఎస్. ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పంచకర్ల సందీప్ ను అభినందించిన మంత్రి డోలా, ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 2: పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యునిగా నియమితులైన జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల నాగ సందీప్ ను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. ఎం.వి.పి. కాలనీలోని గంటా శ్రీనివాసరావు నివాసంలో శనివారం సందీప్ వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సందీప్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ హయంలో ప్రజల పక్షాన నిలబడి సందీప్ అనేక పోరాటాలు చేశారని గంటా గుర్తు చేశారు. సందీప్ కు పదవి ఇవ్వడం ద్వారా కష్టపడి పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చినట్టయ్యిందని పేర్కొన్నారు. భీమిలి మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు కురుమిన రామస్వామి నాయుడు, 8 వ వార్డు జనసేన అధ్యక్షుడు శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాటక రంగానికి వన్నెతెచ్చిన బళ్లారి రాఘవ

### జయంతి సందర్భంగా పూలమాలలతో ఘన నివాళులను అర్పించిన నగర మేయర్



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 2: సమాజ ఉద్ధరణకు, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు నాటక రంగం ద్వారా బళ్లారి రాఘవ విశేష కృషి చేశారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు న్యాయవాది, నాటక రంగ స్థల నటుడు , కీర్తిశేషులు బళ్లారి రాఘవ చిత్రపటానికి జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ ఇతర అధికారులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బళ్లారి రాఘవ అనంతపురం జిల్లా తాడిపర్తి లో నరసింహచారి, శేషమ్మ దంపతులకు 1880 ఆగస్టు 2 న జన్మించారని, ఆయన 14వ ఏట లోనే మెట్రిక్యులేషన్ పూర్తి చేసి బళ్లారిలో వార్ లా కళాశాలలో ఎఫ్ఏ, మద్రాస్ లోని క్రిస్టియన్స్ కాలేజీలో బిఏ తో పాటు న్యాయ శాస్త్ర విద్యను అభ్యసించారని తెలిపారు. బళ్లారి రాఘవ ఎక్కువగా క్రిమినల్ కేసులు వాదించడంతో ఆయనను బ్రిటిష్ ప్రభుత్వం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించి రావు బహదూర్ బిరుదునిచ్చిందన్నారు. తన సంపదను, సమయాన్ని నాటక రంగ పురోగతి కొరకు వెచ్చించారని తెలిపారు. ఆయన సునందిని, చాంద్ బీబీ, విజయనగర పతనం, భారత యుద్ధం, హరిచంద్ర, రామదాసు, సుభద్ర మొదలైన నాటకాలలో పలు పాత్రలో నటించి అలరించడంతోపాటు నాటక రంగం ద్వారా సమాజ ఉద్రణకు ఎంతో పాటుపడేవారని ఆయన సేవలను మేయర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిడిహెచ్ దామోదరావు, జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ,ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి .వాసుదేవరెడ్డి, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

### ఈరోజు శనివారం స్మార్ట్ మీటర్లను ను వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు .

### స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ తాడేపల్లి సిపిఎం నాయకులు అవగాహన సదస్సును నిర్వహించారు.

### స్మార్ట్ మీటర్లు వల్ల కలిగే నష్టాలను వివరిస్తున్న కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు .



విద్యుత్ వినియోగంలో వినియోగాన్ని నిర్ధారించే సాధారణ మీటర్లకు ప్రతిగా కూటమి ప్రభుత్వం కొత్తగా అమరుస్తున్న స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని స్మార్ట్ మీటర్ల వలన జరిగే నష్టాలను వివరిస్తూ ప్రజా ఐక్యవేదిక ముద్రించిన కరపత్రాలను సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఉండవల్లి సెంటర్లోని భవన నిర్మాణ కార్మికులకు మరియు పుష్కర్ కాలనీలో నివాసితులకు కరపత్ర లుపంపిణీ చేస్తూ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బూరగా వెంకటేశ్వర్లు, సిఐటియు పట్టణ కార్యదర్శివేముల దుర్గారావు, మాట్లాడుతూ గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టమని చెప్పినటువంటి కూటమి ప్రభుత్వం నేడు అదే మీటర్లను బిగించడం ద్వారా ప్రజలపై భారాలకు తెర లేపిందని విమర్శించారు.షాపులకు, కంపెనీలకు, కొన్నిచోట్ల ఇళ్లకు బిగించిన చోట అధికంగా బిల్లు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారని తెలిపారు. పాత మీటర్ల స్థానంలో కొత్త మీటర్ల పేరుతో అదా నీ గ్రూపుకు చెందిన మీటర్ల దొంగ చాటుగా బిగించి, ప్రజానీకం మీద మరింత కరెంటు బిల్లుల భారం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.కరెంటు బిల్లులు ఇప్పటికే అనేక రెట్లు బిల్లు లు అధికంగా వస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు.ఈనెల 5వ తేదీన నులకపేట సెంటర్లోని కరెంటు ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని నాయకులు వివరించారు ఈ కార్యక్రమంలో కే బాబురావు, కే మేరీ, ఆంజనేయులు, సోమేశ్వరి, కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

# యువతే భారతావని నిర్మాణానికి ఆధార స్తంభాలు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్**

**వేడుకగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవం**

**2122 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం**

**60 మంది విద్యార్థులకు బంగారు పతకాలు**

**ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లు**




**చేబ్రోలు ఆగస్టు 1(లక్ష్యం న్యూస్)::** హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, హైదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యూజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారిలకు గౌరవ డాక్టరేట్‌లు అందజేత

ఏఐ టూల్స్‌పై పట్టు సాధించండి : హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు

వినూత్న పరిష్కారాలు వెతకండి : హైదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి

సృతజనాత్మకతకు దక్కిన గౌరవమిది: మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యూజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారి

సామరస్యాన్ని, శాంతిని పెంపొందించాలి : విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

ఆవిష్కరణలే భారతదేశ వ్యూహం కావాలి : విజ్ఞాన్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు

యువతే భారతావని నిర్మాణానికి ఆధార స్తంభాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 13వ స్నాతకోత్సవాన్ని శనివారం వర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ విజ్ఞాన్‌లో విద్యార్థులు ఇంజినీరింగ్‌తో పాటు హ్యూమానిటీస్, వ్యవసాయంతో పాటు ఏఐ, డిజైన్‌తో పాటు చట్టాన్ని కలిపి చదువుతున్నారు. ఇక్కడ గ్రాడ్యుయేట్లను తయారు చేయడం కాదు %-% భవిష్యత్తు నిర్మాణ శిల్పులను తయారు చేయడమే విజ్ఞాన్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ నిర్మాణంలో విశ్వవిద్యాలయాలకు కీలక పాత్ర ఉందన్నారు. ఇవి కేవలం విద్యా కేంద్రాలు కాదని, ఇవి పరిశోధన, ఆవిష్కరణ, స్టార్టప్‌లు మరియు సమగ్ర అభివృద్ధికి కేంద్రాలుగా మారాయన్నారు. ఇంజినీరింగ్ వల్ల వ్యవసాయ రంగానికి డ్రోన్లు, సెన్సర్లు, డేటా ఆధారిత ఫార్మింగ్ సాధ్యమైందన్నారు. ఆరోగ్యరంగంలో దయగ్నొస్టిక్స్, డ్రగ్ డెలివరీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. పాలసీ, విద్య, మానసిక శాస్త్రంలో డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా స్థిరమైన పరిష్కారాలు సాధ్యమవుతున్నాయన్నారు. ఇంజినీరింగ్ ఒక శాస్త్ర విభాగం కాదు %-% ఇది మార్పు యొక్క భాషగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగా కాకుండా, ఒక టెక్ %-% నాలెడ్జ్ సిటీగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తోందన్నారు. స్మార్ట్ శ్రేణి మౌలిక వసతులు, సుస్థిరత, డిజిటల్ పాలన, ప్రజా కేంద్ర సేవలతో ఆవిష్కరణ కేంద్రంగా మారుతోందన్నారు. అదే సమయంలో, 'క్వాంటం వ్యాలీ' అనే ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రపంచ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా మారాలన్న దిశగా సాగుతోందన్నారు. ఇది భారత జాతీయ క్వాంటం మిషన్ (ఎన్‌క్యూఎం)కి అనుగుణంగా అమలవుతుందన్నారు. అమరావతిని సిలికాన్ వ్యాలీ తరహాలో అభివృద్ధి చేసే దిశగా ఈ ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఈ కొత్త అమరావతిని నిర్మించేవారు ఎవరు? కేవలం అధికారులు కాదు, కేవలం ఇంజినీర్లు కాదు %-% మీలాంటి విద్యార్థులు, యువతే ఆ నిర్మాణానికి ఆధార స్తంభాలని వెల్లడించారు. నేడు డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులందరూ బాధ్యతలతో నిండిన వారిగా ముందుకు వెళ్లాలన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం మీకు ఇచ్చిన విజన్, విలువలు, నీతి, సహనాన్ని ప్రపంచానికి చూపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వాస్తవానికి విజయం అంటే ఏమిటి? "విజయం అనేది పదం కాదు %-% అది ప్రయాణం. అది మన ప్రయత్నాల్లో, మన కృషిలో ఉంది. విజయం సంపదలో కాదు, ప్రజ్ఞలో ఉంది. విజయం పేరు కోసం కాదు, పరమార్థం కోసం ఉండాలి" అని తెలిపారు. ఎవరైతే తమ స్వంత లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుంటారో వారే నిజంగా విజేతలుగా నిలుస్తారన్నారు. ఇతరులతో మిమ్మల్ని పోల్చుకోకండి. ప్రతి ఒక్కరి ప్రయాణం ప్రత్యేకం. మీరు మీ గతాన్ని చూడండి %-% మీ లక్ష్యానికి ఎంత చేరువయ్యారో చూడండి. అదే నిజమైన కొలమానమని వెల్లడించారు. అత్యున్నత విజయాలు, ఎన్నో అపజయాల నుంచే వస్తాయని, ఉదాహరణకు, అబ్రహాం లింకన్ జీవితాన్ని పరిశీలిస్తే.... రాష్ట్ర శాసనసభకు ఓడిపోయారు, హౌస్ స్పీకర్ పదవికి ఓడిపోయారు, కాంగ్రెస్ నామినేషన్ కోల్పోయారు, అమెరికా సెనేట్‌కు రెండు సార్లు ఓడిపోయారు..... కానీ ఆయన ఆశలను వదలలేదు. ఆత్మవిశ్వాసం సాక్షిగా ఆయన అమెరికా ప్రెసిడెంట్‌గా ఎదిగారు తెలియజేసారు. మన మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలామ్ గారు చెప్పిన మాటలు "ఫెయిల్ అంటే ఫస్ట్ అటెంప్ట్ ఇన్ లెర్నింగ్. ఎండ్ అంట్ ఎఫర్ట్ నెవర్ డైస్. నో అంటే నెక్స్ట్ ఆపర్చునిటీ" అని విద్యార్థులతో పంచుకున్నారు. విజయం అనేది ఒక గమ్యం కాదు %-% అది ప్రయాణం. ఆ ప్రయాణం మొదలెట్టడమే మొదటి విజయం. ప్రతిజ్ఞ, పట్టుదల, కృషి ఉంటే ప్రతి ఒక్కరూ విజేతలవ్వగలరని తెలియజేసారు.

**ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు**

13వ స్నాతకోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేసిన హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, హైదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యూజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారిలకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేసింది.

**2122 మందికి డిగ్రీలు : విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్**

13వ స్నాతకోత్సవం సందర్భంగా మొత్తం 2122 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశామని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. వీటితోపాటు 60 ( అకడమిక్ గోల్డ్ మెడల్స్%-% 26, బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ అవార్డులు%-%23, చైర్మన్ గోల్డ్ మెడల్%-%1, లావు వెంకటేశ్వర్లు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, ఆలపాటి రవీంద్రనాథ్ ఎండోమెంట్ గోల్డ్ మెడల్స్%-%3, స్పెషల్ అప్రిసియేషన్ అవార్డు%-% 1, బెస్ట్ లీడర్%-%1, బెస్ట్ ఎన్‌సీసీ క్యాడెట్%-%1, బెస్ట్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్%-%1, ఎగ్జంప్లరీ స్టూడెంట్ అవార్డు%-%1, బెస్ట్ అవుట్‌గోయింగ్ స్టూడెంట్ ఫ్రమ్ హాస్టల్%-%2 విద్యార్థులకు బంగారు పతకాలను అందజేసామని వెల్లడించారు.

**ఏఐ టూల్స్‌పై పట్టు సాధించండి : హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు**

విద్యార్థులందరూ ఏఐ టూల్స్‌పై పట్టు సాధించాలని హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు అన్నారు. విద్య, ఉద్యోగం, ఆట, పాట... ఎందులో టాపర్‌గా నిలవాలన్నా మంచి అలవాట్లు, చక్కని ప్రణాళిక ఎంతో కీలకమన్నారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే వీటిని ప్రణాళికతో అమలు చేస్తే భవిష్యత్‌లో కోరుకున్న విభాగంలో రాణించడం సులువవుతుందన్నారు. " విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ఒక్కటే విజయాన్ని అందించలేదు. ముఖ్యమైన జీవన నైపుణ్యాలను అలవర్చుకున్నవారే జీవితంలో రాణించగలరు. మేటి అకడమిక్ పరిజ్ఞానంతో పాటు విశ్వనైపుణ్యాలను సొంతం చేసుకున్నవారు వృత్తి జీవితంలోకి ధైర్యంగా అడుగుపెట్టి రాణించగలరు. జిజ్ఞాస, సమర్థ సమయ పాలన, బుద్ధి స్థిరత్వం, వేగంగా సంగ్రహించుకోగలగడం... ఇలా ఎన్నో అంశాలు విజయాన్ని ప్రభావితం చేస్తాయి " అని పేర్కొన్నారు.

**వినూత్న పరిష్కారాలు వెతకండి : హెదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి**

సాంకేతిక పురోగతి నుంచి సామాజిక అసమానత వంటి అనేక గణనీయమైన సవాళ్లను ప్రపంచం ఎదుర్కొంటోందని హెదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి పేర్కొన్నారు. వీటిని కరుణ, సానుభూతి, ప్రపంచ పౌరసత్వ భావనతో పరిష్కరించడం రేపటి బాధ్యతాయుతమైన నాయకులుగా యువకుల బాధ్యత అన్నారు. వీటి కోసం వినూత్న పరిష్కారాలు వెతకాలని, స్థిరమైన భవిష్యత్‌కు కృషి చేయాలని కోరారు. విశ్వవిద్యాలయ స్థాయిలో మీరు నేర్చుకున్న విద్యను నీతి సూత్రాలకు అనుగుణంగాను, వృత్తిపరమైన జ్ఞానం నిరంతర సమాజ అభివృద్ధిని జీవితకాల బాధ్యతగా విద్యార్థులు తీసుకోవాలన్నారు.

**సృతజనాత్మకతకు దక్కిన గౌరవమిది: మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యూజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారి**

లిటిల్ మ్యూజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారి మాట్లాడుతూ విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య సృజనాత్మకతకు పెద్ద పీట వేస్తారని తెలిపారు. డాక్టరేట్ తనకు కాదని, ప్రతిభకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని అభిప్రాయపడ్డారు. యువత కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలని సూచించారు. తలుచుకుంటే ఏదైనా సాధ్యమేనన్నారు. విలువలతో కూడిన విద్య జీవితాన్ని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని చెప్పారు. దేశానికి నైపుణ్యం ఉన్న యువత అవసరం ఎంతో ఉందని, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు.

**సామరస్యాన్ని, శాంతిని పెంపొందించాలి : విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

విద్యార్థులందరిలో సామరస్యం, శాంతి పెంపొందాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. ప్రపంచం వైపు చూస్తే, సయోధ్యకంటే సంఘర్షణ, సామరస్యత కన్నా విభేదాలు, శాంతికన్నా కలహాలు కనిపిస్తున్నాయన్నారు. దేశాధినేతల మధ్య సహకారం తగ్గిపోవడం, పరస్పర నిందారోపణలు, ప్రాంతీయ స్థాయిలోనూ అసహనాలను పెంచుతున్నాయన్నారు. ఈ పరిస్థితుల మధ్య మళ్లీ ఒక గాంధీ, ఒక బుద్ధుడు పుడితే ఎంత మంచిదో అనిపిస్తోందన్నారు. మానవత్వాన్ని గుర్తు చేస్తూ, శాంతిని వ్యాప్తి చేస్తూ, మానవాళిని మళ్లీ సద్గతికి నడిపించగల వారు కావాలని పిలుపునిచ్చారు. వేదాలు కూడా 'ఓం శాంతిః శాంతిః శాంతిః' అంటూ ప్రారంభమవుతాయని, శాంతే మన అభివృద్ధికి మూలస్తంభమన్నారు. ఇప్పుడు ప్రపంచానికి మీరు అవసరమని, మీ రంగం ఏదైనా కావచ్చు. మీరు చేసే మొదటి పని... మీ ఇంట్లో, పరిసరాల్లో, కార్యాలయంలో %-% సామరస్యాన్ని, శాంతిని పెంపొందించాలి. అదే నిజమైన మార్పునకు ప్రారంభమన్నారు. మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. నేను ఈ ప్రపంచానికి ఏం ఇవ్వగలను? నేను దయను చాటగలనా? మానవాళిని నయం చేసే పరిష్కారాలను రూపొందించగలనా? కంపెనీలకే కాకుండా సమాజానికి ఉపయోగపడే విలువను సృష్టించగలనా? అని ప్రశ్నించుకోవాలన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతూ, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతోంది. మనం అంతగా స్వదేశీ ఉత్పత్తులను రూపొందించడంలో ఇప్పటికీ వెనుకబడేలా ఉన్నాం. కొత్త ఆవిష్కరణలు, సేవలు మాత్రమే కాదు %-% అవి సమాజానికి అందుబాటులో ఉండేలా చేయడం కూడా మీ బాధ్యత కూడా మీదేనన్నారు. ఈ స్నాతకోత్సవం... మీరు మార్పుకు నాంది పలికే సందర్భం కావాలన్నారు.

**ఆవిష్కరణలే భారతదేశ వ్యూహం కావాలి : విజ్ఞాన్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు**

ఆవిష్కరణలే భారతదేశ అభివృద్ధి వ్యూహం కావాలని విజ్ఞాన్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మేకిన్ ఇండియా మాత్రమే కాదు %-% ఇన్వెంట్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా, లీడ్ ఫ్రమ్ ఇండియా కూడా కావాలని పిలుపునిచ్చారు. భారత భవిష్యత్తు అనేది.. విభిన్న రంగాలలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడంపై, విజ్ఞానాన్ని వ్యవస్థగా మారుస్తూ, ఆలోచనలను ప్రభావంగా మలచడంపై ఆధారపడి ఉందన్నారు. దేశంలోని యువతకు ఆలోచన ఉంది, పరిశోధన ఉంది, పట్టుదల కూడా ఉందన్నారు. అయితే, ఇప్పుడు మనకు అవసరమైనవి ఏంటంటే...

రిస్క్ తీసుకునే ధైర్యాన్ని ప్రోత్సహించే వాతావరణం,

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లను ప్రోత్సహించే సంస్కృతి,

ఆలోచనలను ఉత్పత్తులుగా మార్చే వ్యవస్థ,

ఉత్పత్తులను ప్రపంచ స్థాయి పరిష్కారాలుగా అభివృద్ధి చేసే దృష్టికోణం కావాలన్నారు. ఇంజినీర్లు అందరూ యంత్రాలను, చిప్‌లు, రోబోట్లు తయారుచేయాలని, మేనేజ్‌మెంట్ విద్యార్థులందరూ సప్లై చైన్స్, దేశీయ ఉత్పత్తులను ప్రపంచానికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. భారతదేశానికి ప్రపంచ వేదికపై అత్యుత్తమ అవకాశాలున్నాయన్నారు. ఈ శతాబ్దాన్ని నిర్ణయించే రంగాల్లో భారతదేశం ముందుండేలా చూడాల్సిన బాధ్యత ఇప్పుడు మీదేనని వెల్లడించారు. మన సాంకేతిక మౌలికవైద్యాన్ని మనమే నిర్మించాలని, ప్లాట్‌ఫామ్స్‌ను మనమే రూపొందించాలన్నారు. ఫ్రంటియర్ టెక్నాలజీలలో మనమే నాయకత్వం వహించాలన్నారు. అంతర్జాతీయంగా గౌరవం పొందాలంటే... మనం స్వబలాన్ని నిర్మించుకోవాలన్నారు. ఆత్మనిర్భర్ భారత్ %-% ఇది ఇక నినాదం కాదు. ఇది మార్గదర్శకమన్నారు. మీ పాత్ర %-% భారత భవిష్యత్తులో మార్గనిర్దేశం అవుతుందన్నారు. మీ తరం భారతదేశం ఆధారపడే దేశంగా మిగలాలా?. లేక స్వావలంబనతో అభివృద్ధి చెందే దేశంగా మారాలా? అనేదానిని నిర్ణయిస్తుందన్నారు. మీ దారి ఏదైనా కావచ్చు %-% స్టార్టప్ వ్యవస్థాపకులు, పాలసీ మేకర్లు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు.. మీరు మోసేది ఒక లక్ష్యమని మర్చిపోకండి. భారతదేశానికి అవసరమైనదాన్ని నిర్మించాలని, భారతదేశం సృష్టించినదాన్ని కాపాడండని పిలుపినిచ్చారు. వినియోగదారులుగా కాదు %-% సృష్టికర్తలుగా ఎదగాలని, మీ ధైర్యం, సంకల్పమే %-% 'నవ భారత్' రూపాన్ని నిర్ణయిస్తాయని ఉద్ఘాటించారు. విజయం కోసం కాదు %-% సేవ కోసం ముందుకు సాగాలని, ఆదాయాల కోసం కాదు %-% అభివృద్ధి కోసం జీవించాలని, భవిష్యత్తును ఊహించడానికే కాదు %-% సృష్టించడానికే సాగండని పిలుపినిచ్చారు.

**బంగారు పతకాల విజేతలు వీరే..**

స్నాతకోత్సవం సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆయా విభాగాల్లో సత్తా చాటిన 60 విద్యార్థులకు బంగారు పతకాలు అందజేసింది. ప్రతిష్టాత్మక చైర్మన్స్ గోల్డ్ మెడల్ %-% షేక్ సిరాజ్ ( సీఎస్ఈ%-% ఏఐఎంఎల్),
లావు వెంకటేశ్వర్ల ఎండోమెంట్ అవార్డ్ %-% ప్రభాత్ కుమార్ రాజ్ ( సీఎస్ఈ),
బండారుపల్లి వెంకటేశ్వరరావు అవార్డ్ %-% ఆంద్రూ బ్లేజ్ పిట్ట ( సీఎస్ఈ),
ఆలపాటి రవీంద్రనాథ్ ఎండోమెంట్ అవార్డ్ %-% హరి ప్రియ నర్రా ( బయో ఇన్ఫర్మాటిక్స్),
స్పెషల్ అప్రిసియేషన్ అవార్డ్ %-% గురజాపు లిఖిత చువ్వ ( సీఎస్ఈ %-% సీఎస్‌బీఎస్),
బెస్ట్ లీడర్ అవార్డ్ %-% చిలుకూరి విజయ్ రామి రెడ్డి ( సీఎస్ఈ),
బెస్ట్ ఎన్‌సీసీ క్యాడెట్ %-% కే.నోకేష్ ( ఈఈఈ),
బెస్ట్ ఎన్ఎస్ఎస్ అవార్డ్ %-% బీ.సంకీర్తన్ రెడ్డి ( సీఎస్ఈ).

వివిధ డిపార్ట్‌మెంట్‌ల నుంచి అకడమిక్ గోల్డ్ మెడల్ స్టూడెంట్స్

బయెటెక్నాలజీ విభాగం నుంచి సీ.సాయి రాఘవేంద్ర,
కెమికల్ ఇంజినీరింగ్ విభాగం నుంచి జీ.జగదీశ్వర రావ్,
సివిల్ నుంచి అనికేత్ కుమార్,
సీఎస్ఈ విభాగం నుంచి కే.వెంకట బిందు శ్రీ ,
ఈసీఈ నుంచి షేక్ మొహిసేన తబసుమ్,
ఈఈఈ విభాగం నుంచి తోట యశ్విత,
ఐటీ నుంచి ఎన్.మణి శల్య కుమార్,
మెకానికల్ విభాగం నుంచి సీ.అబ్దుల్ కలాం,
అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ నుంచి ఎస్.కీర్తన,
బయోఇన్ఫర్మాటిక్స్ విభాగం నుంచి పగడాల ప్రేమిత,
ఫుడ్ టెక్నాలజీ నుంచి ఎండీ రోషిన్,
బీఎంఈ నుంచి జీ.పూజిత,
సీఎస్ఈ%-% ఏఐఎంఎల్ నుంచి షేక్ కబ్బ అన్సారియా,
సీఎస్ఈ%-% సైబర్ సెక్యూరిటీ నుంచి యక్కలి సిరి తేజ,
సీఎస్‌బీఎస్ నుంచి జీ. లిఖిత చువ్వ,
రోబోటిక్స్ అండ్ ఆటోమెషిన్ నుంచి వర్రి పేనుష్య,
టెక్స్‌టైల్ నుంచి మెఘుల్ అఫ్రీద్,
బీబీఏ నుంచి కే.పూజిత,
బీసీఏ నుంచి అడప జోత్స్న నిఖిత,
బీఎస్సీ నుంచి సీ. వాసంత బ్లెస్సి,
బీఫార్మసీ నుంచి గోవింద్ కుమార్,
బీఎస్సీ హానర్స్ అగ్రికల్చర్ నుంచి షేక్ జవేరియా,
ఎంబీఏ నుంచి కర్రి భార్గవి,
ఎంసీఏ నుంచి ఏ.స్రవంతి,
ఎంటెక్ సీఎస్ఈ నుంచి కే. క్రిష్టియానా రోస్ ఎలిజబెత్,
ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి ఉయ్యూరు నితిన్,
డిప్లొమా సీఎస్ఈ నుంచి బండారి నాని తదితరులు బంగారు పతకాలు సాధించారు.

**అంబరాన్నింటిన సంబరం**

డిగ్రీలు చేతబట్టుకున్న వేళ విద్యార్థుల సంబరం అంబరాన్ని అంటింది. కేరింతలతో వర్సిటీ ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. నాలుగేళ్ల తమ అనుభవాలను విద్యార్థులు ఒకరికొకరు పంచుకున్నారు. తరగతి గదుల్లో గడిపిన క్షణాలను నెమరువేసుకున్నారు. విశ్వవిద్యాలయంతో తాము పెంచుకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సరదగా గడిపిన గడియలను మళ్లీ మళ్లీ గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. గుర్తుగా సెల్ఫీలు దిగారు. దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిన బూనారు. విద్యార్థులంతా తలపాగా, కండువా వేసుకుని అచ్చతెలుగు పెద్ద మనుషుల్లా కనిపించారు. సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబిస్తూనే సాంకేతిక విద్యా సర్టిఫికెట్లను పొందారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ , సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, బోర్డు ఆఫ్ మేనేజిమెంట్ సభ్యులు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, స్నాతకోత్సవ కన్వీనర్లు సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతుల కోసం పోరాడుతున్న అశోక్ బాబుపై దాడి చేయడం అమానుషం





రేపల్లెఆగస్టు02(లక్ష్యం న్యూస్)రైతుల కోసం పోరాడుతూ పోలీసుల దాడిలో గాయపడి రేపల్లె ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వేమూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ అశోక్ బాబును వైయస్సార్సీపి నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కోన రఘుపతి. మీడియాతో మాట్లాడుతూరైతు పక్షాన నిలబడి రైతుల కోసం పోరాటాలు చేస్తున్న అశోక్ బాబు ప్రయత్నం హర్షనీయం.ఈ దాడి చూస్తుంటే ఒంటి చేత్తో నలిపేస్తా అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు గుర్తుకు వస్తున్నాయని,అధికారాన్ని అడ్డుపెట్టుకొని పోలీసుల అన్నదండలతో ప్రస్తుత నాయకులు దారుణాలు సృష్టిస్తున్నారన్నారు.కడుపు కాలిన రైతు తిరగబడితే పతనం తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు.రాష్ట్రంలో 80 శాతం మంది ప్రజలు వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని, అలాంటి రైతులకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రైతు సంక్షేమానికి కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా అమ్ముకోలేని పరిస్థితుల్లో స్థానిక రాజకీయ నాయకులు అండదండలు ఉంటేనే పంట అమ్ముకోలేని పరిస్థితి గత ఖరీఫ్లో మనం చూసాం. రైతుల కోసం పోరాటం చేస్తున్న అశోక్ బాబును పోలీసు వ్యవస్థ ఒక తీవ్రవాదులా వ్యవహరించింది. తీర ప్రాంతాలైన వేమూరు, రేపల్లె, బాపట్ల ప్రాంతాల రైతుల సంక్షేమం కోసం అశోక్ బాబు చేస్తున్న ప్రయత్నానికి మేమందరం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం.ఏ స్థాయి ఉద్యమానికైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మేమంతా సిద్ధంగా ఉన్నామన్నారు.అశోక్ బాబుకు మద్దతుగా రైతులకు వెన్నుదన్నుగా పార్టీ శ్రేణులు రోడ్డు మీదకు రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.మాజీ శాసనసభ్యులు పేర్ని నాని మాట్లాడుతూరైతుల సమస్యపై శాంతియుతంగా నిరసన పోరాటం చేస్తున్న అశోక్ బాబుపై పోలీసులు దాడి తీవ్ర విచారకరం. సముద్ర తీర ప్రాంతాలైన రేపల్లె వేమూరు ప్రాంతాలలో పంట సాగు ఇబ్బందికరంగా మారింది.రైతులు పొలాలు పంట సాగుకు సిద్ధం చేసుకుని నారుమడులు పోసుకుని ఆకుమడులను కడుపులో బిడ్డలా కాపాడుకుంటారు.రాష్ట్రంలో తెల్లోళ్ళు పోయి నల్లోళ్ళ పరిపాలన నడుస్తుంది. కూటమి ప్రభుత్వం కాలువలలో తూటి కాడలు కూడా తీయలేని ప్రభుత్వం అన్నారు.అందిన కాడికి అప్పులు తీసుకొచ్చి ఇంట్లో భార్య పిల్లలు నగలు తాకట్టు పెట్టి పొలం పండించిన రైతుకు మాత్రమే నష్టం విలువ తెలుస్తుందన్నారు.ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకులకు పొలాలను ప్లాట్లుగా మార్చుకొని వ్యాపారం చేసుకోవడం తప్ప రైతుల బాధ తెలియదు.ప్రస్తుత రాజకీయ నాయకులకు భూమి కనబడితే ప్లాట్లుగా మార్చి ఎంత సంపాదించుకోవచ్చు ఎన్ని ప్లాట్లు వేసుకోవచ్చు అనే ఆలోచన తప్ప రైతుల కష్టం తెలియదన్నారు.ఏడాది పరిపాలనలో ప్రజలందరికీ అర్థమవుతుందని,వేమూరు నియోజకవర్గంలోని రైతులు సమస్య పరిష్కరించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఒక వైసీపీ కాదు సిపిఐ, సిపిఎం, బిఎస్పి మరియు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మీ అధికారపు మదాన్ని దించడానికి ప్రతి ఒక్కరూఅశోక్ బాబుకు మద్దతుగా నిలబడతారని హెచ్చరిస్తున్నాం. తక్షణమే జిల్లా ఇరిగేషన్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి బాధ్యులపై తగు చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించే దిశగా ముందుకెళ్లాలని డిమాండ్ చేస్తున్నాఅన్నారు.ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు టీజేఆర్ సుధాకర్ మాట్లాడుతూఉన్నత చదువులు చదువుకొని సుదీర్ఘంగా రాజకీయాలలో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న వేమూరు నియోజకవర్గ వైసిపి పరిశీలకులు అశోక్‌బాబు పై దాడి అమానుషం.అటువంటి వ్యక్తిపై పోలీసు వ్యవస్థ ఒక రౌడీగా, గుండా గా రోడ్డు మీద ఈడ్చుకుంటూ చేసిన అవమానాన్ని రాష్ట్ర దళిత జాతి తీవ్రంగా ఖండిస్తున్నాంఅన్నారు.రైతుల కోసం కాలువలలో పేరుకుపోయిన గుర్రపుడెక్క తూటి కాడలను తొలగించమనడం ఆయన నేరమా ప్రతిపక్షాలు ప్రశ్నించి రైతుల కోసం ఉద్యమాలు చేయడం నేరమా ప్రజాస్వామ్యం ఎక్కడ పనిచేస్తుందన్నారు.కొండేపి లో ప్రజలకు సేవ చేసి ప్రస్తుత వేమూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై వినూత్న నిరసన తెలుపుతున్న అశోక్ బాబు కు జరిగిన అవమానం రాష్ట్ర దళిత జాతికి జరిగిన అవమానంగా పరిగణిస్తున్నాం.రానున్న రోజుల్లో 29 లో ఎన్నికలు వచ్చినా రాష్ట్రానికి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటాంఅన్నారు.పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూభట్టిప్రోలు నుంచి చెరుకుపల్లి వెళ్ళే కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క తూటి కాడలను తొలగించాలని ప్రభుత్వ అధికారులను ప్రజాప్రతినిధులను కోరిన అశోక్ బాబుపై దాడి విచారకరం.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.కాలువలలో పేరుకుపోయిన తూటి కాడలు వల్ల రైతులకు పెట్టుబడి పెరిగిందని,సహృదయంతో పేరుకుపోయిన తూటి కాడలను తొలగించాలని అడిగిన అశోక్ బాబు ను ఇబ్బంది పట్టడం ఎంతవరకు సమంజసంఅన్నారు.రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించి గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకొని సీజ్ ద షిప్ అంటూ ప్రజలకు ఏ విధంగా న్యాయం చేశారో అదేవిధంగా ఈ సమస్యపై స్పందించి న్యాయం చేయాలి.రైతులకు న్యాయం చేయని పక్షంలో రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత బలపరిచి నిరసనలు తెలియజేస్తాంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు కు పాలాభిషేకం



క్రోసూరు ఆగస్టు 1(లక్ష్యం న్యూస్)::క్రోసూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ సీనియర్ నాయకులు కూటమి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ పెదకూరపాడు నియోజవర్గం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వీరి చిత్రపటానికి క్రోసూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద పాలాభిషేకం చేశారు రైతు సోదరులకు రైతు భరోసా నిమిత్తం రైతాంగానికి 20000 రూపాయల్లో ఏడు వేల రూపాయలు ఖాతాలో జమ చేయటం వల్ల టీడీపీ సీనియర్ నాయకులు పాలాభిషేకం జరిపినారు ఈ యొక్క కార్యక్రమంలో కాంద్రు కాశయ్య టిడిపి సీనియర్ నాయకులు అనుముల వెంకట్రాంరెడ్డి షేక్ అస్సాన్ చిల్కా రాంబాబు గుజ్జరి వెంకట్రావు చిలకా రవి గోగిశెట్టి రవి అనుమల రాంరెడ్డి తదితరు నాయకులు పాల్గొన్నారు

# సిపిఐ మహాసభను కార్యాకర్తలు జయప్రదం చేయండి



క్రోసూరు ఆగస్టు 1(లక్ష్యం న్యూస్)::పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ క్రోసూరు మండల కేంద్రంలో నాలుగు రోడ్ల సెంటర్లో సిపిఐ పల్నాడు జిల్లా రెండో మహాసభను వినుకొండలో జరుగుతుంది కావున సిపిఐ కార్యకర్తలు శాఖ సభ్యులు ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరు 7,8 తేదీల్లో జరిగే మహాసభను జయప్రదం చేయవలసిందిగా ఈ ఒక మహాసభకు కామ్రేడ్ ఏ మారుతి వరప్రసాద్ జిల్లా కార్యదర్శి ముఖ్య అతిథులు కామ్రేడ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ కామ్రేడ్ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు కామ్రేడ్ జంగాల అజయ్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య కామ్రేడ్ షేక్ హుస్సేన్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ కాస రాంబాబు జిల్లా సహాయ కార్యదర్శి అత్యధిక విచ్చేయుచున్నారు కావున క్రోసూరు మండలం నుండి సిపిఐ కార్యకర్తలు శాఖ కార్యదర్శిలు ప్రజాసంఘాలు తదితరులు ఈ యొక్క మహాసభను జయప్రదం చేయవలసిందిగా సిపిఐ ఉన్న క్రోసూరు మండలం కార్యదర్శి పోదుగని నాగేశ్వరరావు మండల సహాయ కార్యదర్శి పసుపులేటి యాదగిరి నాగరాజు వేణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు